

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## పీఎం ఆదర్శ గ్రామ్ యోజనలో కేంద్రం ఇస్తున్న నిధులు రూ.50 లక్షలకు పెంచాలి

- పీఎం ఏజేఏవై కింద మంజూరైన సంక్షేమ వసతి గృహాలకు త్వరితగతిన నిధులు విడుదల చేయాలి 4

- కేంద్రాన్ని కోరిన మంత్రి డోలా

## ఢిల్లీ పీఠం బీజేపీ కైవసం!

### ఆప్‌ను ఊడ్చేసిన కమలదళం



- మొత్తం 70 స్థానాల్లో 48 సాధించి ఘన విజయం
- 22 సీట్లకే ఆప్ పరిమితం
- హ్యాట్రిక్ జీరోలతో చతికిలపడ్డ కాంగ్రెస్
- ఆప్ అగ్రనేతలు కేజ్రీవాల్, సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి
- వెంటాడిన అవినీతి కుంభకోణాలు

11



## అభివృద్ధితో ఢిల్లీ రుణం తీర్చుకుంటాం

11

- విజయోత్సవ సంబరాల్లో ప్రధాని మోదీ

*ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సుపరిపాలనతో తన ట్రాక్ రికార్డును నిరూపించుకున్నారు... ఎన్డీయే అంటే అభివృద్ధికి గ్యారంటీ అనడానికి ఇదే నిదర్శనం- మోదీ*

## మోదీని నమ్మారు బీజేపీని గెలిపించారు

- హస్తిన ఎన్నికల ఫలితాలపై సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- ఢిల్లీ ప్రజల ఆకాంక్షలను ఆప్ ప్రభుత్వం విస్మరించింది
- సంక్షేమం సాకుతో అవినీతికి పాల్పడితే ప్రజాతిరస్కారమే
- సమర్థ, సుస్థిర, విజనరీ పాలనతోనే సమాజంలో మార్పు
- కంటిన్యుటీ ఆఫ్ గవర్నమెంట్‌తో తిరుగులేని విజయాలు
- ఇది చరిత్ర చెప్తోన్న, నిరూపిస్తున్న సత్యం
- ఒకే పార్టీ, ఒకే నేత సుదీర్ఘ కాలం అధికారంలోవున్న రాష్ట్రాల్లో ఉత్తమ ఫలితాలు
- 2047నాటికి దేశంలో ఎక్కువ తలసరి ఆదాయం ఏపీలోనే..
- విలువలు లేని వారు విలువల గురించి మాట్లాడటం సబబు కాదు
- ప్రజా తీర్పును గౌరవించలేని జగన్‌ది అహంకార ధోరణి
- ప్రజల సౌకర్యార్థం తెచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌పైనా పిచ్చికూతలు
- మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

2



*ఢిల్లీలో బీజేపీ గెలుపు దేశ ప్రజలందరి గెలుపు. ప్రధాని నరేంద్ర మోదీ సమర్థ నాయకత్వాన్ని, సుస్థిర పాలనను ప్రజలు విశ్వసించారని చెప్పడానికి -ఢిల్లీలో బీజేపీ గెలుపు ఒక నిదర్శనం. పీపుల్స్ ఫస్ట్ నినాదానికి ఢిల్లీ ఫలితాలు పెద్ద ఉదాహరణ. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచగలవన్న నమ్మకం సాధించిన పార్టీలే విజయాలు సాధిస్తాయి. గత ఐదేళ్లలో ఏపీలో, ఢిల్లీలోని ప్రభుత్వాలు ప్రజాకాంక్షలను పట్టించుకోలేదు. ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్‌పై కాటేశారు. కొందరు సంక్షేమం ఇస్తున్నామని మాయమాటలు చెబుతూ అవినీతికి పాల్పడుతున్నారు. దీంతో ప్రజలు వారిని తిరస్కరిస్తున్నారు. ప్రశ్నిస్తే ఎదురుదాడులు చేయడం, సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా అవమానించడం చేస్తున్నారు. దానికి ఏపీ, ఢిల్లీనే ఉదాహరణ. ఢిల్లీలో సరైన విద్యావకాశాలు లేవు. ఆస్పత్రులు లేవు. మంచినీరు, డ్రెయినేజీ వాటర్ కలిసిపోయే పరిస్థితి. ఢిల్లీ మొత్తం గార్భేజ్‌గా మారింది. యమునా పొల్యూషన్‌తో నిండిపోయింది. ప్రపంచంలోనే పొల్యూటెడ్ సిటీ ఢిల్లీ. దీంతో ప్రజలు విసిగిపోయారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మనదేశం సర్వతోముఖాభివృద్ధి సాధించగలదన్న నమ్మకం కుదిరింది కనుకే -ఢిల్లీ ప్రజలు బీజేపీకి పట్టంగట్టారు. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్డీఏ సాధించిన చారిత్రక విజయం, సుస్థిర పాలన అందిస్తున్న ప్రధాని మోదీని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా.*

**- సీఎం చంద్రబాబు నాయుడు**

## ఎన్డీఏ విధానాలపై నమ్మకానికి నిదర్శనం

- ఢిల్లీలో బీజేపీ విజయంపై మంత్రి లోకేష్ హర్షం



అమరావతి (చైతన్యరథం): ఢిల్లీలో ఘన విజయం సాధించిన బీజేపీకి రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ అభినందనలు తెలియజేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో డబుల్ ఇంజిన్ సర్కార్‌పై ఢిల్లీ ప్రజలు తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటించారు. వికసిత్ భారత్ దారిలో నడుస్తామని ఢిల్లీ ప్రజలు స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం, ఉజ్వల భవిష్యత్తుకు ప్రాధాన్యతనిచ్చే ఎన్డీఏ పాలనా విధానాలపై ప్రజల నమ్మకానికి ఢిల్లీ విజయమే నిదర్శనం. ఢిల్లీ ప్రజల ఆకాంక్షల సాధనలో కొత్త ప్రభుత్వం విజయం సాధించాలని మంత్రి లోకేష్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమారుడు మనోజ్ రెడ్డి, సుమేఘారెడ్డిల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు



## ఎస్సై శ్రీహరి బెదిరించి రూ.లక్ష నొక్కాడు

- దందాపై విచారణ జరిపించి చర్యలు తీసుకోండి
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి ఫిర్యాదు
- భూ కబ్జాలు, ఆక్రమణపైనా వెల్లువెత్తిన వినతులు
- అర్జీలు స్వీకరించిన పల్లా, పెమ్మసాని, అచ్చెన్నాయుడు

4



## కోటప్పకొండలో మహాశివరాత్రికి ఘనంగా ఏర్పాట్లు

- పరిశీలించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్
- భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశం
- కోటప్పకొండ అభివృద్ధి ఘనత కోడెలదే
- రానున్నరోజుల్లో మరింత అభివృద్ధి చేస్తాం
- గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేశారని విమర్శ

- వివరాలు 5లో..

# మోదీని నమ్మారు బీజేపీని గెలిపించారు

- హస్తిన ఎన్నికల ఫలితాలపై సీఎం చంద్రబాబు వ్యాఖ్య
- ఢిల్లీ ప్రజల ఆకాంక్షలను ఆప్ ప్రభుత్వం విస్మరించింది
- సంక్షేమం సాకుతో అవినీతికి పాల్పడితే ప్రజాతిరస్కారమే
- సమర్థ, సుస్థిర, విజనరీ పాలనతోనే సమాజంలో మార్పు
- కంటిన్యుటీ ఆఫ్ గవర్నమెంట్‌తో తిరుగులేని విజయాలు
- ఇది చరిత్ర చెప్తోన్న, నిరూపిస్తున్న సత్యం
- ఒకే పార్టీ, ఒకే నేత సుదీర్ఘ కాలం అధికారంలోవున్న రాష్ట్రాల్లో ఉత్తమ ఫలితాలు
- 2047నాటికి దేశంలో ఎక్కువ తలసరి ఆదాయం ఏపీలోనే..
- విలువలు లేని వారు విలువల గురించి మాట్లాడటం సబబు కాదు
- ప్రజా తీర్పును గౌరవించలేని జగన్‌ది అహంకార ధోరణి
- ప్రజల సౌకర్యార్థం తెచ్చిన వాట్సాప్ గవర్నెన్స్‌పైనా పిచ్చికూతలు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ
- ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ విజయంపై హర్షం వ్యక్తం చేసిన సీఎం



అమరావతి (చైతన్య రథం): ఢిల్లీ ప్రజలు బీజేపీకి చారిత్రాత్మక విజయాన్ని అందించారు. ప్రధాని మోదీ సమర్థ నాయకత్వానికి, సుస్థిర పాలనకు పట్టంగట్టారు. ఇది దేశ ప్రజలందరి గెలుపు. గత ఐదేళ్లలో ఏపీలో, ఢిల్లీలోని ప్రభుత్వాలు ప్రజల ఆకాంక్షలను పట్టించుకోలేదు. ఓటేసిన పాపానికి ప్రజల భవిష్యత్‌పై కాటేశారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తూ ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఉండవల్లి నివాసంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఢిల్లీ ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపుపై హర్షం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు సుస్థిర పాలన అందిస్తున్న ప్రధాని మోదీని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానన్నారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మనదేశం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.

## పీపుల్స్ ఫస్ట్ నినాదానికి ఢిల్లీ ఫలితాలు ఉదాహరణ

ప్రపంచంలో ఎక్కడికివెళ్లినా మనది భారతదేశం అంటాం. ఢిల్లీ రాజధాని అని చెబుతాం. ఎవరైనా సరే మంచి భవిష్యత్, అవకాశాల కోసం రాష్ట్ర రాజధాని, దేశ రాజధానికి వెళ్లాలనుకుంటారు. కానీ వెదర్ పొల్యూషన్, పొలిటికల్ పొల్యూషన్ కారణంగా ప్రజలు ఢిల్లీకి వెళ్లడం మానేసి ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారు. ఒకప్పుడు ప్రతిరోజూ బీహార్ నుంచి ఢిల్లీకి కార్మికులు వెళ్లేందుకు ట్రైన్ ఉండేది. కొన్నేళ్లుగా వారు ఢిల్లీకి రావడంలేదు. ఒక్కోసారి పరిస్థితులు తారుమారు అవుతాయి అనడానికి ఢిల్లీనే ఉదాహరణ. ప్రపంచంలో ఎక్కడైనా పీపుల్స్ ఫస్ట్ నినాదమే పనిచేస్తుందనడానికి ఈ ఢిల్లీ ఎన్నికలే ఉదాహరణ. అభివృద్ధి జరిగితే సంపద సృష్టించవచ్చు. సంపద వస్తే ప్రభుత్వ ఆదాయం పెరుగుతుంది. ఆ ఆదాయం ఖర్చు పెడితే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయవచ్చు. తలసరి ఆదాయం పెంచి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచవచ్చు. గుడ్ గవర్నెన్స్, గుడ్ పాలిటిక్స్ ఎంతో ముఖ్యం. మన దేశంలో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించి 34 సంవత్సరాలు అయింది. అంతకుముందు ఢిల్లీ రాజధానిగా బ్రిటీష్ పాలన అమలయ్యేది. మద్రాసు, కలకత్తా ఇలా ప్రెసిడెన్సీలు ఉండేవి. హైదరాబాద్‌లాంటి కొన్ని ప్రాంతాలుండేవి. 1991లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయి. సంస్కరణలకు ముందు మన గ్రోత్ రేటుపై ప్రపంచం ఎగతాళి చేసేది. మన తెలుగుబిడ్డ పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు తెచ్చారు. అందరికీ సమానావకాశాలు వచ్చాయి. 1995లో మహారాష్ట్ర స్థూల రాష్ట్ర ఉత్పత్తి 55 బిలియన్ యూస్ డాలర్లు. అది 2024నాటికి 490 బిలియన్ యూస్ డాలర్లు అయ్యింది. అంటే 9 రెట్లు వృద్ధి చెందింది. గుజరాత్... 24 బిలియన్ యూస్ డాలర్లు కాగా ఇప్పుడు 370 బిలియన్ యూస్ డాలర్లు . అంటే 15 రెట్లు పెరిగింది. 1995-2024 మధ్య మన తలసరి ఆదాయం 9రెట్లు పెరిగింది. తెలుగు రాష్ట్రాల్లో 3000 డాలర్ల తలసరి ఆదాయం ఉంది. 1995లో ఆర్థిక సంస్కరణలు రాగానే టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకెళ్లాము. జనాభా నియంత్రణపైనా దృష్టి పెట్టాము. పబ్లిక్ పాలసీలు తెచ్చాము. పోటీ ప్రపంచాన్ని తట్టుకుని నిలబడ్డాము. ఐటీని ప్రమోట్ చేశాము. అదే సమయంలో సమర్థ నాయకత్వం, సుస్థిర పాలనతో అభివృద్ధి చేశాము. సుస్థిర పాలన, సమర్థ నాయకత్వంతోనే గుజరాత్‌లో వృద్ధి రేటు పెరిగింది.

## దేశానికి సరైన నాయకుడు ప్రధాని మోదీ

మోదీ నాయకత్వంలో మన దేశం అభివృద్ధిలో నెంబర్ వన్ అవుతుంది. కొందరు సంక్షేమం ఇస్తున్నామని మాయమాటలు చెబుతూ అవినీతి చేస్తున్నారు. దీంతో ప్రజలు వారిని తిరస్కరిస్తున్నారు. ప్రశ్నిస్తే ఎదురుదాడులు చేయడం, సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా అవమానించడం చేస్తున్నారు. దానికి ఏపీ, ఢిల్లీనే ఉదాహరణ. ఢిల్లీలో సరైన విద్యావకాశాలు లేవు. ఆస్పత్రులు లేవు. మంచినీరు, డ్రెయినేజీ వాటర్ కలిసిపోయే పరిస్థితి. ఢిల్లీ మొత్తం గార్బేజ్‌గా మారింది. యమునా పొల్యూషన్‌తో నిండిపోయింది. ప్రపంచంలోనే పొల్యూటెడ్ సిటీ ఢిల్లీ. ఒకప్పుడు దేశానికి సైన్యమంతా పంజాబ్ నుంచే వచ్చేవారు. దేశానికి కావాల్సిన ధాన్యం, గోధుమలు సరఫరా చేసేవారు. ఆ రాష్ట్రంలో ఐదు నదులున్నాయి. కానీ నేడు పంజాబ్ డ్రగ్స్ మయమైంది. ప్రతిరోజూ పంజాబ్‌నుంచి ఢిల్లీకి క్యాన్సర్ చికిత్స కోసం వచ్చే రోగుల కోసం ఒక రైలే వస్తోంది. 2047నాటికి రాష్ట్రంలో 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ ఉండాలి. 2047నాటికి రాష్ట్రంలో తలసరి ఆదాయం 42,000 డాలర్లుకు చేరాలి. మంచి నాయకత్వంతో ముందుకెళ్తే 2047నాటికి మన దేశమే నంబర్‌వన్‌గా నిలుస్తుంది. 2047నాటికి దేశంలో ఎక్కువ తలసరి ఆదాయం ఏపీలోనే ఉండాలన్నది మా లక్ష్యం. అలాగే రాష్ట్రంలో 15 శాతం వృద్ధిరేటు రావాలి.

## సంపద సృష్టించలేనివారికి బటన్ నొక్కే అర్హత లేదు

ఢిల్లీ ప్రజలు కొంత సమయం తీసుకున్నారు కానీ మన ఏపీ ప్రజలు బటన్ నొక్కే కార్యక్రమానికి విసుగొందారు. గత ఐదేళ్లలో పాలకులు చిన్న, పెద్దా లెక్కలేకుండా ఇష్టానుసారంగా మాట్లాడారు. లిక్కర్‌లో జోక్యం చేసుకున్న కుటుంబాలు బాగుపడవు. అది పాపిష్టి డబ్బు. పేదవారి ఆరోగ్యాన్ని నాశనం చేసి ఎంజాయ్ చేసే అధికారం పాలకులకు లేదు. లిక్కర్ మాఫియాను నడిపారు. వ్యవస్థలను నాశనం చేశారు. దేవతలు ధ్యానం చేసిన రిషికొండ ప్రాంతంలో ప్యాలెస్ కట్టుకున్నారు. ఢిల్లీలోనూ శేష్‌మహల్ కట్టారు. అక్కడా, ఇక్కడా ప్యాలెస్‌లోకి వారు వెళ్లలేదు. రూ.10 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఓటేసిన పాపానికి కాటేశారు. విధ్వంసం చాలా సులభం. నిర్మాణాత్మకంగా పనిచేయడం చాలా కష్టం. మొత్తం ప్రజల అవకాశాలను సర్వ నాశనం చేశారు. సంపద సృష్టించలేని వ్యక్తులు, ప్రభుత్వ ఆదాయం పెంచలేని వ్యక్తులకు బటన్ నొక్కే అర్హత లేదు. ప్రజలకు సంక్షేమం అందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలి. అదే సుస్థిర పాలన. బాధ్యత కలిగిన రాజకీయ పార్టీలుగా మనందరం ఎన్నికల మేనిఫెస్టో చెప్పాం కాబట్టి ఏం చేసినా పర్లేదు, ఇష్టానుసారంగా మాట్లాడతానంటే కుదరదు.

## వాట్సాప్ గవర్నెన్స్‌పై అనవసర రాద్ధాంతం

మనందరిపై గురుతర బాధ్యత ఉంది. నేను వ్యక్తులను విమర్శించడం లేదు. వారు అవలంభించిన సిద్ధాంతాల వల్ల ప్రజలకు మేలు జరగలేదని చెబుతున్నాను. రాజకీయాల్లోకి వచ్చింది ప్రజలకు సేవ చేయడానికి అని నాయకులు గుర్తుంచుకోవాలి. జగన్ రెడ్డిని ప్రజలు ఎమ్మెల్యేగానే గెలిపించారు. ప్రతిపక్ష నేతగా కాదు. విలువలు లేని వారు విలువలపై మాట్లాడటం సబబు కాదు. నా అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ 60 దేశాల్లో నిరసనలు తెలిపారు. తెలంగాణలోనూ నిరసనలు జరిగాయి. వాటిని అణగదొక్కాలని చూశారు. కానీ ఏమైందో అందరం చూస్తున్నాం. ఒకప్పుడు కమ్యూనిస్టులు బలంగా ఉన్నారు. నేడు ఆదరణ కోల్పోయారు. 1995లో నేను ప్రజలను చైతన్య పరిచాను. నేడు నరేంద్రమోదీ అదే చేస్తున్నారు. నేడు ప్రజలకు సంతృప్తి కలిగే పాలన అందిస్తున్నాను. ఏ ఆఫీసర్, ఏ కార్యకర్త తప్పు చేసినా నాదే బాధ్యత. సాంకేతికత సాయంతో ఫైల్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని నేను మంత్రులకు చెబితే వక్రీకరించి రాస్తున్నారు. వాట్సాప్ గవర్నెన్స్‌ను కూడా నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. ప్రజలను మభ్యపెట్టి ఇష్టానుసారంగా పక్కదారి పట్టిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు అన్నారు.

## 1995 నుంచి 2024 వరకు సీఎం వివరించిన వివిధ రాష్ట్రాల జీఎస్డీపీ వివరాలు

**GSDP Comparison Across states 1995 to 2024**

| S.No | State | 1995 | 2024 | No. of Times Increase | Per Capita Income |
|---|---|---|---|---|---|
| 1 | Maharashtra | 55 Billion USD | 490 Billion USD | 9 Times | 3500 USD |
| 2 | Gujarat | 24 Billion USD | 370 Billion USD | 15 Times | 4500 USD |
| 3 | West Bengal | 51 Billion USD | 241 Billion USD | 4.7 Times | 1925 USD |
| 4 | Tamil Nadu | 45 Billion USD | 355 Billion USD | 8 Times | 3950 USD |
| 5 | United AP | 22 Billion USD | 390 Billion USD (AP 190 - TG - 200) | 12 Times | 3000 USD |
| 6 | Karnataka | 43 Billion USD | 290 Billion USD | 7 Times | 4150 USD |
| 7 | UP | 38 Billion USD | 356 Billion USD | 9 Times | 1160 USD |
| 8 | Rajasthan | 33 Billion USD | 175 Billion USD | 5 Times | 2100 USD |
| 9 | Bihar | 7.55 Billion USD | 120 Billion USD | 16 Times | 750 USD |
| 10 | Kerala | 12. 5 Billion USD | 160 Billion USD | 12 Times | 3500 USD |
| | | | | | |
| | India | 330 Billion USD | 3570 Billion USD | 11 times | 2300 USD |

# 2 నెలల్లో వంద శాతం 'బీసీ' యూనిట్లు గ్రౌండింగవ్వాలి

## - అధికారులకు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

తిరుపతి (చైతన్యరథం): ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మరో రెండునెలల్లో ముగియనుందని, ఆ లోగా బీసీ కార్పొరేషన్ల ఆధ్వర్యంలో అందజేస్తున్న స్వయం ఉపాధి పథకాల లబ్ధిదారులను ఎంపిక చేసి, యూనిట్లు 100 శాతం గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. శనివారం తిరుపతిలోని పద్మావతి గెస్ట్‌హౌస్‌లో జిల్లా బీసీ కార్పొరేషన్, చేనేత, జౌళిశాఖాధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. బీసీలను ఆర్థికంగా పైకి తీసుకువచ్చేందుకు బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు కార్పొరేషన్ల ద్వారా సీఎం చంద్రబాబునాయుడు స్వయం ఉపాధి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇందుకోసం పాడి, గొర్రెలు, మేకల పెంపకం యూనిట్లు, మహిళలకు కుట్టుమిషన్లతోపాటు ఈవెంట్ మేనేజ్‌మెంట్ నిర్వహణపై ఆర్థిక సాయమందించను న్నట్లు తెలిపారు. జనరిక్ మెడికల్ షాపుల ఏర్పాటుకు కూడా ఆర్థిక సాయమందిస్తున్నామన్నారు. అన్ని కుల వృత్తులవారికి ఆర్థిక భరోసా కలిగించేలా యూనిట్ల ఏర్పాటుకు సబ్సిడీతో కూడిన రుణాలు అందజేస్తున్నా మన్నారు. బీసీ స్వయంఉపాధి యూనిట్ల దరఖాస్తుల స్వీకరణ గడువు ఈ నెల 12వ తేదీ వరకూ పొడిగిం చిన విష యాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. రాబోయే రెండు నెలల కాలంలో జిల్లాలో నిర్దేశించిన లక్ష్యం మేరకు అన్ని యూనిట్లు గ్రౌండింగయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో అర్హులకే ప్రాధాన్యమివ్వాలన్నారు. యూనిట్ల ఏర్పాటులో ఇబ్బందులురాకుండా జిల్లాస్థాయి బ్యాంకు అధికారులతో సమన్వయం చేసుకోవాలని బీసీ కార్పొ రేషన్ అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు.



ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఆధ్వర్యంలో యూనిట్ల నిర్వహణపై మంత్రి ఆరా తీశారు.

### చేనేతకు పెద్దపీట

జిల్లాలో చేనేతవస్త్రాల విక్రయాలకు తీసుకుంటున్న చర్యల గురించి చేనేత, జౌళి శాఖాధికారులను మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు చేనేత పరిశ్రమకు పెద్ద పీట వేస్తున్నార న్నారు. రాష్ట్రంలో వీవర్ శాలలు, టెక్స్‌టైల్స్ పార్కుల తో చేనేత క్లస్టర్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. నేతన్నలకు 365 రోజులూ పనికల్పించడమే సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ధ్యేయమన్నారు. దీనిలో భాగంగానే చేనేత రంగానికి ఆర్థిక పరిపుష్టి కలిగేలా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. నూతన టెక్స్‌టైల్స్ పాలసీ తీసుకొచ్చారన్నారు. పలు రాయితీలు నేతన్నలకు అందిస్తున్నారన్నారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, చేనేత జౌళి శాఖ ఏడీ పి.వరప్రసాద్, ఆప్కో జిల్లా మార్కెటింగ్ అధికారి కోటేశ్వరరావు, ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు ఏడీ వెంకట్రావు, లేపాక్షి మేనేజర్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో మొదటి సారిగా క్లినికల్ సైకాలజీ కోర్సులు

- త్వరలో ప్రారంభిస్తాం
- వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడి

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి సారిగా క్లినికల్ సైకాలజీ కోర్సుల్ని ప్రారంభించనున్నామని వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలియజేశారు. మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి వ్యాధి నిర్ధారణ, చికిత్స అందించడంలో క్లినికల్ సైకాలజిస్టులు కీలక పాత్ర వహిస్తారన్నారు. దీంతోపాటు అన్ని రకాల రోగులు వ్యాధుల నుంచి పూర్తిగా కోలుకోవడం(రిహేబిలిటేషన్)లో కూడా ప్రధాన భూమిక వహిస్తారు. కానీ మన రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల్లో



క్లినికల్ సైకాలజిస్టులు దాదాపుగా లేని పరిస్థితి నెలకొంది. దీనికి కారణం రాష్ట్రంలోనే కాక దాదాపు అన్ని చోట్లా క్లినికల్ సైకాలజీ కోర్సులు నిర్వహించక పోవడమే. క్రమేపీ పెరుగుతున్న మానసిక సమస్యలు, క్లినికల్ సైకాలజిస్టుల లోటును దృష్టిలో పెట్టుకుని అతి త్వరలో రెండేళ్ల వ్యవధితో కూడిన ఎం.ఫిల్, ఒక ఏడాదిపాటు సాగే ప్రొఫెషనల్ డిప్లొమా ఇన్ క్లినికల్ సైకాలజీ కోర్సుని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఈ రెండు కోర్సుల్ని వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు వీలుగా మార్గదర్శకాల్ని తయారు చేయాలని అధికారుల్ని ఆదేశించాను. క్లినికల్ సైకాలజీ విద్యను నియంత్రించే రిహాబిలిటేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాతో సంప్రదింపులు జరిపి ఎంతో ఉపయోగ కరమైన ఈ కోర్సుల్ని రాష్ట్రంలో త్వరలో ప్రారంభిస్తామని తెలియజేయడానికి సంతోషిస్తున్నానని ఎక్స్‌లో మంత్రి సత్యకుమార్ పోస్ట్ చేశారు.

# కార్యదర్శుల సమావేశానికి ముందస్తు జాగ్రత్తలు

- ముఖ్యకార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా ఆదేశం
- సచివాలయంలో జరుగుతున్న ఏర్పాట్ల పరిశీలన

అమరావతి(చైతన్యరథం): సచివాలయంలో ఈ నెల 11న మంగళవారం జరగను న్న కార్యదర్శుల సమావేశానికి పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని ప్రభుత్వ ముఖ్య కార్యద ర్శి (పొలిటికల్) ముఖేష్‌కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. సమావేశ నిర్వహణ కు సచివాలయంలో చేస్తున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ముఖ్యమంత్రి తో పాటు అన్ని శాఖలకు చెందిన మంత్రులు హాజరవుతున్న నేపథ్యంలో ఏర్పాట్లలో ఎటు వంటి లోపాలకు తావులేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రొటోకాల్ ప్రకారం అందరికీ సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, ఆయా శాఖల మంత్రులకు



అందుబాటులో సంబంధిత కార్యదర్శులు ఉండే విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అన్ని శాఖలకు చెందిన కార్యదర్శులు, వారి శాఖలకు చెందిన ప్రగతి నివేదికలతో పాటు భవిష్యత్ ప్రణాళికలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సమా వేశంలో వివరించే అవకాశం ఉన్నందున సమావేశ మందిరంలో టీవీలు, మైక్‌లు చక్క గా పనిచేసేలా చూడాలని సూచించారు. సమావేశ మందిరంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశానికి హాజరయ్యే ప్రముఖులు అందరికీ స్వాగతం పలికేలా ఫ్లెక్స్ బ్యానర్లు, సమావేశం వివ రాలను తెలిపే బ్యాక్‌డ్రాప్‌లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. సమావేశ మందిరాన్ని రకారకాల పూల కుండీలతో అలంకరించాలని ఆదేశించారు. సమావేశానికి హాజరయ్యే ప్రముఖులకు ఎక్కడ..ఏ విధంగా భోజనాల ఏర్పాట్లు చేయాలి, సమావేశ సమయంలో కాఫీ, టీ, స్నాక్స్‌ను ఏ విధంగా పంపిణీ చేయాలనే అంశాలపై సూచనలిచ్చారు. సాధార ణ పరిపాలనా శాఖ ప్రొటోకాల్ డైరెక్టర్ టి.మోహన్, ఐటీ, ఐపీఆర్ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలకు పకడ్బందీగా ఏర్పాట్లు

- శ్రీశైల దేవస్థానం అధికారులకు మంత్రి మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ఆదేశం
- బ్రహ్మోత్సవాలకు మంత్రిని ఆహ్వానించిన దేవస్థాన ఈవో, అర్చకులు

అమరావతి (చైతన్యరథం): శ్రీశైలంలో అత్యంత వైభవంగా నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల కోసం విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులను రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టు బడులు, మౌలిక సదుపాయాల శాఖల మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ఆదేశించారు. సచివాలయం లోని కార్యాలయంలో మంత్రి



బీసీ జనార్థన్ రెడ్డిని శనివారం శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం.శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా కలిసి, శ్రీశైలంలో నిర్వహించే బ్రహ్మో త్సవాలకు ఆహ్వానపత్రిక అందజేశారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని శ్రీశైలంలో నిర్వహించనున్న బ్రహ్మోత్స వాల సన్నద్ధతపై ఈ నెల 10వ తేదీన శ్రీశైలం ఆలయ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో మంత్రుల కమిటీ ఆధ్వర్యం లో సమీక్షా సమావేశం జరగనున్న నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు జరుగుతున్న ఏర్పాట్లు, భక్తుల సౌక ర్యార్థం తీసుకుంటున్న జాగ్రత్తలు, భద్రతా చర్యలపై ఆలయ ఈవోని మంత్రి వివరాలు అడిగి తెలుసుకు న్నారు.. ఈ సందర్భంగా మంత్రికి శ్రీశైల మల్లిఖార్జునస్వామి – భ్రమరాంబ అమ్మవార్ల ప్రతిమను, ఆలయ డైరీ, క్యాలండర్‌ను ఈవో అందజేశారు. మంత్రికి స్వామి వార్ల తీర్థప్రసాదాలు అందజేసి, ఆలయ పండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# ప్రధాని మోదీ పాలనా దక్షతకు నిదర్శనం

**- ఢిల్లీలో బీజేపీ గెలుపుపై మంత్రి కొల్లు రవీంద్ర హర్షం**

అమరావతి (చైతన్యరథం): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుపై రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. అద్భుత విజయం సాధించిన బీజేపీ నేతలకు, కార్యకర్తకలు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాలనా దక్షతకు ఈ గెలుపు నిదర్శనం. మోదీ సారథ్యంలో అప్రతిహతంగా విజయయాత్ర సాధిస్తున్న బీజేపీ మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నా. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రచారం ఢిల్లీ ఎన్నికల ముఖ చిత్రాన్ని మార్చేసింది.



ప్రజాస్వామ్యంలో అభివృద్ధికి ఇచ్చే ప్రాధాన్యత ఢిల్లీలో బీజేపీ గెలుపుతో స్పష్టమైంది. ప్రజలు అవినీతిని ఎప్పటికీ సహించరని ఢిల్లీ ఎన్నికల్లో నిరూపించారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో మెరుగైన పాలనతో ఢిల్లీలో మరింత అభివృద్ధి జరగాలని మంత్రి రవీంద్ర ఆకాంక్షించారు.

చైతన్యరథం

# ఎస్సై శ్రీహరి బెదిరించి రూ.లక్ష నొక్కాడు





- దందాపై విచారణ జరిపించి చర్యలు తీసుకోండి
- ప్రజావినతుల కార్యక్రమంలో బాధితుడి ఫిర్యాదు
- భూ కబ్జాలు, ఆక్రమణపైనా వెల్లువెత్తిన వినతులు
- అర్జీలు స్వీకరించిన పల్లా, పెమ్మసాని, అచ్చెన్నాయుడు



మంగళగిరి(చైతన్యరథం): తోట చంద్రయ్య బంధువునంటూ గతంలో వెల్దుర్తి ఎస్సైగా పనిచేసిన వంగా శ్రీహరి తీవ్రంగా ఇబ్బందులు పెట్టి తమ వద్ద రూ.1,00,000 తీసు కున్నాడని పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామానికి చెందిన తోట ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. తమను కూడా పార్టీ మారమని ఇబ్బందులు పెట్టాడని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగిన ప్రజా వినతుల కార్యక్రమంలో నేతలకు ఫిర్యాదుచేశాడు.ప్రస్తుతం ఆయన పొన్నూరు టౌన్‌లో పనిచేస్తున్నాడని, ఎస్సై అక్రమాలపై విచారణ జరిపించి తమ డబ్బులు తమకు ఇప్పించి చర్యలు తీసు కోవాలని కోరారు.టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, కేంద్రమంత్రి పెమ్మ సాని చంద్రశేఖర్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్సీ బీటీ నాయుడు అర్జీలు స్వీకరించారు.

– తనకు నంద్యాలలో ఉన్న ఐదు సెంట్ల స్థలాన్ని శ్రీనివాసరెడ్డి, తిరుపతిరెడ్డి ఆక్రమించుకున్నారని నంద్యాల జిల్లా పెరుసోముల గ్రామానికి చెందిన షేక్ ఖాదర్ సాహెబ్ ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకుని స్థలాన్ని కబ్జా నుంచి విడిపించాలని కోరాడు.

– తమ భూమిని దొప్పర్ల గ్రామ వైసీపీ సర్పంచ్ తప్పుడు పత్రాలతో కబ్జా చేసి వేరేవాళ్లకు అమ్ముకున్నాడని.. దీనిపై విచారించి అతనిపై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం దొప్పర్లకు గ్రామానికి చెందిన కొరుపోలు రమణ ఫిర్యాదు చేశాడు.

– తమ గ్రామంలో తన తాత పేరుపై ఉన్న భూమిని మాజీ వైసీపీ సర్పంచ్ జక్కిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి ఆక్రమించు కున్నాడని పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం పమిడి మర్రు గ్రామానికి చెందిన జొన్నలగడ్డ ఇజ్రాయిల్ ఫిర్యాదు చేశాడు. దీనిపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని, తనకు న్యాయం చేయాలని విన్న వించుకున్నాడు.

– తనను చంపి తన ఇంటిని ఆక్రమించుకునేందుకు రుద్ర శ్రీనివాస రావు, బత్తుల శ్రీనివాసరావు యత్నిస్తున్నా రని గుంటూరు జిల్లా మంగళగిరి మండ లం నవులూరు గ్రామానికి చెందిన గద్దం శివకుమారి ఫిర్యాదు చేశారు. వారిపై గతంలో బైండోవర్ కూడా పెట్టారని, తనకు, తమ కుటుంబానికి వారి వల్ల ప్రాణహాని ఉందని, పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

– తమ ప్రాంతంలో బాలికల విద్యాభి వృద్ధికి జూనియర్ ఉమెన్స్ కళాశాలను ఏర్పాటు చేయాలని చిత్తూరు జిల్లా పెద్ద పంజాని మండలం రాయలపేట గ్రామా నికి చెందిన కె.చంద్రయ్య వినతిపత్రం అందజేశారు.

– తమకు ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలో ఉన్న పొలాన్ని తహసీల్దారు రాజకుమారి అక్ర మంగా తనకు తెలియకుండా మరొకరి పేరుమీదకు మార్చారని గుంటూరుకు చెందిన కొమ్మినేని పద్మజ ఫిర్యాదుచేశారు. దీనిపై విచారించి ఆమెపై చర్యలుతీసుకుని తనకు న్యాయంచేయాలని విన్నవించింది.

– తమకు వారసత్వంగా వచ్చిన భూమిని వైసీపీ కబ్జాదారులు ఆక్రమించు కున్నారని పల్నాడు జిల్లా నాదెండ్ల మండ లం ఇరపు గ్రామానికి చెందిన పూసపాటి పుల్లారావు, పూసపాటి చంద్రశేఖర్‌రావు, పూసపాటి వీర బ్రహం ఫిర్యాదు చేశారు. వారి కబ్జా నుంచి తమభూమిని విడిపించి తమకు న్యాయంచేయాలని వేడుకున్నారు.





ఎమ్మెల్సీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖర్‌కి బీ ఫారాలు అందజేస్తున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, పొంగూరు నారాయణ, పార్టీ నేతలు.



# పీఎం ఆదర్శ గ్రామ్ యోజనలో కేంద్రం ఇస్తున్న నిధులు రూ.50 లక్షలకు పెంచాలి

**- పీఎం ఏజేఏవై కింద మంజూరైన సంక్షేమ వసతి గృహాలకు త్వరితగతిన నిధులు విడుదల చేయాలి**

**- కేంద్రాన్ని కోరిన మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**

ఢిల్లీ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన నిధులు విడుదల చేయాలని కేంద్ర సామాజిక న్యాయ మరియు సాధికారతశాఖ మంత్రి డా.వీరేంద్రకుమార్‌కు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి విజ్ఞప్తిచేశారు.దేశంలోని షెడ్యూల్డ్ సామాజిక వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తీసుకువచ్చిన ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజన (పీఎం ఏజేఏవై)కు సంబంధించి ఢిల్లీలో శనివారం జరి గిన సమన్వయ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి హాజరయ్యారు. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి వీరేంద్రకుమార్ అధ్య క్షత వహించారు. ఈ సమా వేశంలో మంత్రి డోలా మాట్లాడుతూ... ప్రస్తుతం పీఎం ఆదర్శ గ్రామ్ యోజన కింద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న రూ.20 లక్షలు రూ. 50 లక్షలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. దీనితోపాటు ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన శాఖా సంబంధమైన నిధులు విడుదల చేయాలని కోరారు. ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం షెడ్యూల్ వర్గాల ప్రజలకు సంక్షేమం అందించే దిశగా ముందుకు వెళ్తుతోందని ఈ సమావేశంలో మంత్రి డోలా తెలిపారు. PM - AJA కింద మంజూరైన సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు త్వరితగతిన నిధులు కూడా విడుదల చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ విజ్ఞప్తికి కేంద్రమంత్రి వీరేంద్ర కుమార్ సానుకూలంగా స్పందించినట్లు మంత్రి డోలా తెలిపారు.



చైతన్యరథం




అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుమారుడి మనోజ్ రెడ్డి, సుమేఘారెడ్డిల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన సీఎం చంద్రబాబు.

# కోటప్పకొండలో మహాశివరాత్రి ఏర్పాట్లు



- పరిశీలించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్
- భక్తులకు సౌకర్యాలు కల్పించాలని ఆదేశం
- కోటప్పకొండ అభివృద్ధి ఘనత కోడెలదే
- రానున్నరోజుల్లో మరింత అభివృద్ధి చేస్తాం
- గత ప్రభుత్వంలో నిర్లక్ష్యం చేశారని విమర్శ

అమరావతి(చైతన్యరథం): మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో అత్యంత వైభవంగా జరిగే తిరునాళ్లకు పూర్తిస్థాయి ఏర్పాట్లు చేస్తున్నట్లు పల్నాడు జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. కోటప్ప కొండ త్రికోటేశ్వర స్వామిని శనివారం దర్శించుకున్న ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఫిబ్రవరి 26వ తేదీ జరిగే కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. దర్శనం క్యూలైన్లను పరిశీలించి ఎటు వంటి ఇబ్బందులూ లేకుండా భక్తులకు దర్శన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా పారిశుధ్యం, తాగునీరు నిర్వహణను పర్యవేక్షించారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు స్పష్టం చేశారు. కొండపైకి వెళ్లే మార్గంలో ఉన్న పిల్లల పార్క్, జంతు ప్రదర్శనశాల, బోటింగ్ పాయింట్లనూ పరిశీలించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో దేవాలయ నిర్వహణ అస్తవ్యస్తమై భక్తులకు దర్శనం కూడా ఇబ్బందిగా మారిందని విమర్శించారు. భక్తులకు మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన ఏర్పాటుతోపాటు పిల్లల పార్క్, జంతు ప్రదర్శనశాల, బోటింగ్ పాయింట్లకు వెంటనే మరమ్మతులు చేయించాలని సూచించారు. మహాశివ రాత్రి ఏర్పాట్లతో పాటు త్రికోటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనుల పురోగతిని కూడా మంత్రి అడిగి తెలుసుకున్నారు. కోటప్పకొండ త్రికోటేశ్వరస్వామి సన్నిధిలో జరిగే మహాశి వరాత్రి తిరునాళ్లు రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధి చెందినవని వెల్లడించారు. పండుగ సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుంచి దర్శించుకోవడానికి లక్షలాదిగా భక్తులు తరలివస్తారని, దానికి అనుగు ణంగానే ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కోటప్పకొండ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కోడెల శివప్రసాద్‌రావు కోటప్పకొండను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. మరలా కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కోటప్పకొండకు పూర్వ వైభవాన్ని తెస్తున్నామని వెల్లడించారు. ఆయన వెంట ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు,ఎమ్మెల్యేలు ప్రత్తిపాటి పుల్లారావు, అరవింద్‌బాబు, కూటమి నేతలు పాల్గొన్నారు.



## బీసీ సంక్షేమశాఖ హాస్టళ్లలో
# టెన్త్‌లో వంద శాతం ఫలితాలు రావాలి



- తరచూ హాస్టళ్లను సదర్శించండి
- బీసీ సంక్షేమశాఖాధికారులకు మంత్రి సవిత ఆదేశం

తిరుపతి (చైతన్యరథం): కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా రాబోయే పదో తరగతి పరీక్షల్లో బీసీ హాస్టళ్లలో వంద శాతం మేర ఫలితాలు రావాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. ఇందుకోసం విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి స్పెషల్ క్లాస్‌లు నిర్వహించాలని ఆదేశించారు. శనివారం తిరుపతిలోని పద్మావతి గెస్ట్ హౌస్‌లో జిల్లా బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంత్రి సవిత సమీక్షా సమావేశం నిర్వహించారు. మరో నెల రోజుల్లో జరగనున్న పదో తరగతి పరీక్షల నేపథ్యంలో బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల విద్యార్థుల ప్రిపరేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థులను ఒత్తిడికి గురిచేయకుండా, పరీక్షలకు సిద్ధమయ్యేలా సన్నద్ధం చేయాలన్నారు. పాఠాలపై అవగాహన కలిగేలా బోధించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకం నిలబెట్టుకునేలా కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా పదో తరగతిలో ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు.

### నిధుల సమీకరణలో అలసత్వం వద్దు

బీసీ హాస్టళ్ల అభివృద్ధికి ప్రభుత్వం అందజేసే నిధులతో పాటు సీఎస్ఆర్ ఫండ్స్, ఎంపీ ల్యాడ్స్ నిధులు సేకరించాలని బీసీ సంక్షేమ శాఖాధికారులను మంత్రి సవిత ఆదేశించారు. సీఎస్ఆర్ ఫండ్స్ కోసం జిల్లా పరిధిలో ఉన్న పరిశ్రమల యాజమాన్యాలను కలవాలన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్‌ను సంప్రదించాలన్నారు. పార్లమెంట్ సభ్యుల నుంచి ఎంపీ ల్యాడ్స్‌నిధులు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఎంపీలిచ్చే నిధులను వారి పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధికి వెచ్చించనున్నట్లు తెలియజేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో అందరూ ఎంపీలకు ఎంపీ ల్యాడ్స్ నిధుల కోసం లేఖలు రాసినట్లు మంత్రి తెలిపారు. కొందరు ఎంపీలు తమ పార్లమెంట్ పరిధిలో ఉన్న బీసీ హాస్టళ్ల అభివృద్ధి నిధుల కేటాయింపునకు అంగీకారం తెలిపారన్నారు. గత బడ్జెట్‌లో కేటాయించిన నిధులు వినియోగించి హాస్టళ్ల మరమ్మతులు పూర్తి చేయాలన్నారు. దాతలను సంప్రదించి, విరాళాలు సేకరించి హాస్టళ్లలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని మంత్రి సవిత సూచించారు.

### ఎప్పటికప్పుడు హాస్టళ్లను సందర్శించండి

జిల్లా స్థాయి బీసీ సంక్షేమ శాఖాధికారులు ఎప్పటికప్పుడు తమ పరిధిలో ఉన్న హాస్టళ్లను సందర్శించాలని మంత్రి సవిత ఆదేశించారు. తప్పనిసరిగా హాస్టల్ విజిట్స్ చేయాలని, దీనికి సంబంధించిన నివేదికలు తనకు పంపించాలని స్పష్టంచేశారు.

జిల్లాస్థాయి అధికారులు తరచూ హాస్టళ్లు సందర్శించడం వల్ల వార్డెన్లు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉంటారన్నారు. గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు చెల్లించామన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మన చేతిలో ఉందని, అధికారులంతా బాధ్యతా యుతంగా పనిచేయాల్సి ఉందని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ సమీక్షా సమావేశంలో బీసీ జిల్లా సంక్షేమ శాఖాధికారి చంద్రశేఖర్, ఏబీసీడబ్ల్యూఈవోలు బి.జ్యోత్స్న, ఐ.కృష్ణయ్య, కె.లక్ష్మీనారాయణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటాలి

**- అవనిగడ్డ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్**



కడప (చైతన్యరథం) : రచయితలు నిజాయతీతో, నిర్భీతితో సామాజిక వాస్తవాలను ఎలుగెత్తి చాటాలని, అప్పుడే ఆ సాహిత్యం సమాజానికి దర్పణంగా నిలుస్తుందని, సమాజంలో మార్పులు తెస్తుందని అవనిగడ్డ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షుడు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. కడప నగరం శంకరాపురంలోని ఐఎంఏ హాల్లో వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ' వెయ్యేళ్ళ తెలుగు సాహిత్యం – రాయలసీమ భాగస్వామ్యం' పేరిట 2వ సాహిత్య, సాంస్కృతిక మహాసభలు 'సాహితీ సమరాంగణ సార్వభౌమ' శ్రీకృష్ణదేవరాయల సభావేదికపై శనివారం నిర్వహించారు. ప్రారంభ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తొలి తెలుగు శాసనం పుట్టిన గడప రాయలసీమని, రాయలసీమవాసులు మరింత చైతన్యవంతులై భాషను సజీవంగా నిలిపేందుకు కృషి చేయాలని అన్నారు. కడప జిల్లాలో 1970లలో కడప జిల్లా రచయితల సంఘం విస్తృతంగా మహాసభలను నిర్వహించి రాష్ట్ర స్థాయిలో ప్రముఖులైన అనేకమంది కవులు, రచయితలను ఆహ్వానించి విజయవంతంగా నిర్వహించారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితోనే తాము కూడా కృష్ణా జిల్లా రచయితల సంఘం నెలకొల్పి విస్తృతంగా రాష్ట్ర స్థాయి కార్యక్రమాలు, ప్రపంచ తెలుగు మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. 32వేల సంకీర్తనలు రచించిన మహానుభావుడు తెలుగువాడైన తాళ్లపాక అన్నమయ్య ఒక్కడేనని, కానీ ఆ విషయాన్ని మనం ప్రపంచానికి తెలిసేలా చాటి చెప్పుకోలేకపోతున్నామని అసంతృప్తిని వ్యక్తం చేశారు. రాయలసీమలో పోతులూరి వీరబ్రహ్మం, వేమనలాంటి సంఘ సంస్కర్తలు ఆ నాటి సామాజిక చైతన్యం కోసం పాటుపడ్డారన్నారు. లోపాలని కడిగిపారేశారన్నారు. రచయితలు వారిని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

సభాధ్యక్షులు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు మాట్లాడుతూ రచయితలు ధైర్యంగా సమాజంలో ఉన్నటువంటి లోపాలను ఎత్తిచూపేలా రచనలు చేయాలన్నారు. స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రజలను చైతన్యం పరిచేలా తొలి చారిత్రక మహాకావ్యం రాయలసీమ గడ్డపైనే పుట్టిందన్నారు. రాయలసీమ పద్యానికి ప్రసిద్ధి కాగా కోస్తా వచనానికి, తెలంగాణ పాటకు ప్రసిద్ధమన్నారు.

వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి స్వాగతోపన్యాసం చేస్తూ సంఘం అవిర్భావ వికాసాలను సభకు పరిచయం చేశారు. భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో మహా సభలను నిర్వహిస్తామన్నారు. ఆత్మీయ అతిథి, ప్రసిద్ధ చలనచిత్ర నటుడు శివకృష్ణ మాట్లాడుతూ కవులకు, కళాకారులకు రాయలసీమ పెట్టింది పేరన్నారు. కవులు, రచయితులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందన్నారు. విశిష్ట అతిథి, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు శలాక రఘునాథశర్మ మాట్లాడుతూ తెలుగు భాష అమృతం వంటిదని, ఇతర ఏ భాషలో లేనటువంటి నడక తెలుగు పద్యానికి ఉందన్నారు. జర్మన్ దేశస్థుడైన హాల్డెన్ అనే భాషావేత్త భారతదేశంలోని భాషలన్నింటినీ అధ్యయనం చేసి దేశ అధికార భాషగా ఉండవలసిన లక్షణాలు తెలుగుకు మాత్రమే ఉన్నాయని చెప్పారని ఉటంకించారు.

వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం గౌరవాధ్యక్షుడు, గౌరవ అతిథి, వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షుడు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు, గౌరవ అతిథి, వైఎస్సార్ జిల్లా రచయితల సంఘం జిల్లా గౌరవ సలహాదారుడు అలపర్తి పిచ్చయ్య చౌదరి, సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం, తదితరులు మాట్లాడారు. మహా సభల సందర్భంగా రాయలసీమ భాష, సాహిత్యం, సదస్సులు, కవిసమ్మేళనాలు నిర్వహించారు. ప్రత్యేకంగా విద్యార్థులచే నిర్వహించిన యువ కవయిత్రులు ఆలపించిన కవితలు సభికులను ఆకట్టుకున్నాయి.

# కూటమి అభ్యర్థిని అత్యధిక మోజార్టీతో గెలిపించండి : శిరీష



రంపచోడవరం (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రంపచోడవరం మండలం, పెద గెద్దాడ నందు ఎన్డీయే కూటమి పార్టీల శ్రేణులతో గ్రాడ్యుయేట్ పట్టభద్రుల ఓటర్ల ఇంటింటికి వెళ్లి కూటమి ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్ కోరారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, గడిచిన ఏడు నెలల్లో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందన్నారు. దగపడిన రాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు కూటమి ప్రభుత్వం పెద్దఎత్తున కృషి చేస్తుందన్నారు.

ఈనెల 27న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అనంత మోహన్, సలాది, అడబాల బాపిరాజు,బాపిరాజు, సిద్దా వెంకన్న,ముర్ల అన్నారం, తీగల రాజారావు, అన్నిక అప్పారావు, కడబాల సూరిబాబు, తీరందాసు వీరబాబు, పత్రి బాలు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కే రవిబాబు, అన్నిక గంగరాజు, ఎన్ మణికంత, సిహెచ్ చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి బీచ్‌లో ఆక్రమణలు, కట్టడాలపై జీవీఎంసీ సర్వే



విశాఖపట్నం (చైతన్యరథం): సీఆర్ జడ్ నిబంధనలకు విరుద్ధంగా భీమిలి బీచ్ లో నిర్మాణాలు చేపట్టారని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైకోర్టు ఆదేశాలతో భీమిలి బీచ్లో లో జీవీఎంసీ అధికారులు శనివారం సర్వే చేపట్టారు. సీఆర్జెడ్, ఆర్డీవో, పీసీబీ, మున్సిపల్ అధికారులు సర్వేలో పాల్గొన్నారు. విశాఖ జిల్లా భీమిలి తీర ప్రాంతంలో కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జడ్) పరిధి ఎంతో సర్వే చేయాలని, అక్రమ నిర్మాణాలుంటే కూల్చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంపై వారంలో నివేదిక ఇవ్వాలని స్పష్టం చేసింది. విశాఖ జిల్లాలో సీఆర్ డ్ పరిధిని తేల్చి, అందులో అక్రమ నిర్మాణాలను కూల్చడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులు తీరుపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకశాఖ అధికారులు మరొక శాఖపై బాధ్యతను నెట్టుకుంటూ అలసత్వం ప్రదర్శిస్తున్నారని, ఇకనైనా మేల్కొనాలని ఘాటుగా వ్యాఖ్యానించింది. సీఆర్‌డ్ పరిధిని తేల్చడానికి ఇబ్బందేంటని సూటిగా ప్రశ్నించింది. ఏపీ కోస్టల్ జోన్ మేనేజ్మెంట్ అథారిటీ (ఏపీసీజర్ఎంఏ), జీవీఎంసీ కమిషనర్, విశాఖ జిల్లా కలెక్టర్తో కమిటీని ఏర్పాటు చేసింది. నిబద్ధత గల అధికారుల బృందంతో సర్వే చేయించాలని కమిటీకి స్పష్టం చేసింది. ప్రస్తుతం సర్వేను భీమిలికి పరిమితం చేస్తున్నామని, తర్వాత భీమిలి నుంచి విశాఖలోని ఆర్కే బీచ్ వరకు సర్వే చేయిస్తామని తేల్చి చెప్పింది. నివేదిక ఇవ్వడంలో విఫలమైతే తదుపరి విచారణకు హాజరుకావాలని కమిటీ సభ్యులను ఆదేశించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది. హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో అధికార యంత్రాంగంలో కదలిక వచ్చింది. భీమిలి బీచ్ వద్ద సముద్రానికి అతి సమీపంలో సీఆర్డ్ నిబంధనలకు విరుద్ధంగా వైకాపా మాజీ నేత విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డి కాంక్రీట్ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడం లేదని జనసేన కార్పొరేటర్ పీఎల్వీఎన్ మూర్తి యాదవ్ గతంలో హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. భీమునిపట్నం (భీమిలి) సీఆర్ జడ్ జోన్ పరిధిలో శాశ్వత రెస్టోబార్ల ఏర్పాటుతో తాబేళ్ల ఉనికికి ప్రమాదం పొంచి ఉందంటూ గ్రామాభివృద్ధి సేవా సంఘం అధ్యక్షుడు గంటా నూకరాజు మరో పిల్ వేశారు. ఈ వ్యాజ్యాలపై విచారణ జరిపిన హైకోర్టు.. సీఆర్డ్ పరిధి నిర్ణయించి, అక్రమ నిర్మాణాలు ఉంటే కూల్చివేయాలని ఆదేశించింది.

# ప్రభుత్వ వైద్యంపై నమ్మకం పెంచాలి : ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆమదాలవలస (చైతన్యరథం): ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందిస్తున్న వైద్యంపై ప్రజలకు నమ్మకం కలిగించాలని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. పట్టణంలోని 30 పడగల సీహెచ్‌సీలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆసుపత్రిలో నెలకొన్న పలు సమస్యలు వైద్యాధికారి ధర్మాన హరిణి ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా ఆసుపత్రిలో చిన్న పిల్లల వైద్యులు లేక ఇబ్బంది పడుతున్నామని, జనరేటర్ లేకపోవడంతో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, ఎక్స్‌రే ప్లాంట్ మంజూరైనా నేటికీ ఏర్పాటు చేయలేదన్నారు. చిన్న పిల్లలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తానని సమావేశానికి హాజరైన సీనియర్ చిన్న పిల్లల వైద్యులు చాపర సుధాకర్ తెలిపారు. వైద్యులు, సిబ్బంది 39 మంది ఉన్నా.. ప్రతిరోజూ ఆసుపత్రికి వచ్చేవారి మాత్రం తక్కువగా ఉంటుందని, సరైన వైద్యం అందించ డం ద్వారా ప్రజల్లో నమ్మకం కల్పించా ల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే సూచించారు. కాన్పులు ఎక్కువగా జరిగేలా ఆశ కార్యకర్తల ద్వారా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రస్తుత ఆసుప త్రిలో నెలకొన్న సమస్యల పరిష్కారా నికి 20 లక్షల రూపాయలు వరకు ఖర్చు అవుతాయని, ఆసుప త్రిలో రెండు లక్షల మాత్రమే ఉన్నాయని డాక్టర్ హారిణి తెలిపారు. తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే రవికుమార్ ప్రకటించారు. ఈ కార్య క్రమంలో ఎంపిడివో రోణంకి వెంకటరావు, ఆసుపత్రి పాలకవర్గం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి : వెంకయ్యనాయుడు

విజయనగరం (చైతన్యరథం): ప్రతీఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, సేవ జీవితంలో ఒక భాగం కావాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. కొత్తవలస మండలం మంగళపాలెంలో శనివారం శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్టు 27 వ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. గురుదేవా ఛారిటబుల్ ట్రస్టు సేవలను ప్రశంసించారు. ఒక మారుమూల ప్రాంతంలో పల్లె ప్రజలకు ఇటువంటి సేవాకార్యక్రమాలను అందిస్తున్న జగదీష్బాబును అభినందించారు. ఇతరులకు సేవ చేయడం, కష్టసుఖాలను తోటివారితో పంచుకోవడం మన భారతీయ హైందవ సంస్కృతిలోనే ఉందని అన్నారు. సర్వేజనా సుఖినోభవంతు అన్నది మన మౌలిక సూత్రమని పేర్కొన్నారు. కష్టపోయిన, నష్టపోయిన వారిని, సమాజంలో అట్టడుగున దయనీయ పరిస్థితుల్లో ఉన్నవారిని, ఆపదలో ఉన్నవారిని, అన్యాయానికి గురైన వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని చెప్పారు. ప్రముఖ క్రికెటర్ యువరాజ్సింగ్ ఫౌండేషన్తో ఎంఓయు చేసుకుంటున్నామని, తద్వారా కేన్సర్ రోగులకు సేవలను, స్క్రీనింగ్ పరీక్షలను మరింత విస్తృతం నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అతిథులను మాజీ ఉపరాష్ట్రపతి చేతులమీదుగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు ట్రస్టు ప్రతినిధులు, దాతలు, వైద్యులు, యువరాజ్సింగ్ ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక నాయకులు, దివ్యాంగులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి ఘన విజయం ఖాయం

**●రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్**



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ఈ నెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్.డి.ఏ కూటమికి చెందిన కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, ఉభయగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌లను భారీ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరులో పాల్గొన్న నరహరి ప్రసాద్ మాట్లాడుతూ.... గత ఐదేళ్లు అనేక ఇబ్బందులు గురైన యువత ఎన్డీఏ ప్రభుత్వ రాకతో ఊపిరి పీల్చుకుందని ఆనందం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఓటేసిన యువకులు రాష్ట్రంలో విజ్ఞత కలిగిన యువతకు కొదవలేదని నిరూపించారన్నారు. గత ఎన్నికల ఫలితాలే మరలా పునరావృతం అవుతాయని స్పష్టం చేశారు. వైసీపీ ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కనీసం అభ్యర్థులు కూడా కరువయ్యారని చురకలటించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్‌రెడ్డి చేసిన వికృత పాలనతో యువత భవిష్యత్తు అంధకారంలోకి నెట్టబడింది. యువత భవిత కోసం లోకేష్‌బాబు రాష్ట్రమంతా సుమారు 3,132 కి.మీ యువగలం పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో భాగంగా యువత కష్టాలను తెలుసుకొన్న లోకేష్‌బాబు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి పరిష్కార మార్గాలను అన్వేషిస్తున్నారు. అనేక నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే కృత నిశ్చయంతో ప్రపంచ ప్రసిద్ధ కంపెనీలను రాష్ట్రానికి ఆహ్వానిస్తున్నారు. ముఖ్యంగా ఐటి, ఎలక్ట్రానిక్స్, క్లీన్ ఎనర్జీ వంటి రంగాల్లో పెట్టుబడులు తీసుకువచ్చి రాష్ట్ర ఆర్థిక స్థితిని రాష్ట్ర యువత ఆర్థిక సుస్థిరతను మెరుగుపరిచే అద్భుతమైన కార్యక్రమాలు చేపడుతున్నారు.

రాష్ట్రాన్ని ఓ పరిశ్రమల హబ్‌గా నెలకొల్పడానికి లోకేష్ బాబు అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారు. జగన్ రెడ్డి విధానాలతో రాష్ట్రం నుంచి అనేక కంపెనీలు వెళ్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర యువత తీవ్రంగా నష్టపోయిందని ఆ నష్టాన్ని పూరించడానికి నారా లోకేష్‌బాబు అనుక్షణం కష్టపడుతున్నారని తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తు మారాలంటే మరో 20ఏళ్లు చంద్రబాబునాయుడు పాలన రాష్ట్రానికి అత్యవసరం అంటూ నరహరి వరప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర యువత, ఉద్యోగ, నిరుద్యోగ పట్టభద్రుల ఓటర్లందరూ విజ్ఞతతో ఆలోచించి కూటమి అభ్యర్థులను గెలిపించాలని నరహరి కోరారు. ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులైన ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖర్‌లను తమ అమూల్యమైన మొదటి ఓటుతో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# గ్రీవెన్స్ సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు



రామచంద్రపురం (చైతన్యరథం): గ్రీవెన్స్‌లో స్వీకరించిన సమస్యలు పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ చెప్పారు. శనివారం తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ సమస్యలను శాఖల వారీగా అధికారులకు పంపించడమే కాకుండా వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవడానికి అధికారులకు తగు సూచనలు చేస్తామని చెప్పారు.

# పార్వతీపురంలో భారీ అగ్ని ప్రమాదం



పార్వతీపురం (చైతన్యరథం): పార్వతీపురం పట్టణంలోని పాతబస్టాండు వద్ద భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఓ పాత ఇనుప సామగ్రి దుకాణంలో శుక్రవారం రాత్రి 7.15 గంటల సమయంలో పుర కార్యాలయం ఎదురుగా అకస్మాత్తుగా మంటలు ఎగసిపడ్డాయి. ప్లాస్టిక్, వాహనాల టైర్లు, సంచులు కాలిపోవడంతో మంటలు భారీగా వ్యాపించాయి. అగ్నిమాపక వాహనంలో నీరు పూర్తవడంతో సేవల్లో జాప్యం జరిగింది. సుమారు గంటన్నర పాటు భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి. ఎమ్మెల్యే విజయచంద్ర ఘటనా స్థలాన్ని సందర్శించి అగ్నిమాపక, పుర అధికారులతో మాట్లాడారు. వివాహ వేడుకలో కాల్చిన బాణసంచా పడటంతో ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ పోస్టుల భర్తీ

•వెల్లడించిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల



పాలకొల్లు (చైతన్యరథం): ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియగానే డీఎస్సీ ద్వారా వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ కూటమి ప్రభుత్వం చేస్తుందని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో మంత్రి రామానాయుడు ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ,యువకులకు డీఎస్సీ ఉచిత శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. స్థానిక బిఆర్ఎంవి మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరుగుతున్న ఈ తరగతులను శనివారం మంత్రి రామానాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా తరగతులకు హాజరైన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా 16 వేల ఉపాధ్యాయుల పోస్టులకు తొలి సంతకం చేశారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిగానే డీఎస్సీ నిర్వహించి వచ్చే విద్యా సంవత్సరానికి ముందుగానే ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని లోకేశ్ తెలిపారు అన్నారు. శిక్షణా తరగతులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించడం ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగానికి ఎంపిక కావాలని మంత్రి రామానాయుడు ఆకాంక్షించారు. అవనిగడ్డ ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పూర్ణ సారథ్యంలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. తరగతుల నిర్వహణతోపాటు మౌలిక అవసరాలు కల్పించామన్నారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటిస్తూ ఇష్టపడి చదవాలని అప్పుడే జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలుగుతారని మంత్రి రామానాయుడు తెలిపారు. అవనిగడ్డ ప్రగతి కోచింగ్ సెంటర్ నిర్వాహకులు పూర్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగాన్ని పొందాలని పట్టుదలతో ఏకాగ్రతతో చదివితే విజయం వరిస్తుందన్నారు. పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు రావాలనే సదుద్దేశంతో మంత్రి రామానాయుడు కల్పించిన ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఉద్యోగం పొందడం ద్వారా ఆయనకు బహుమతి ఇవ్వాలన్నారు. మీరంతా ఉద్యోగాలు పొందాలని మంచి ఉద్దేశంతో తరగతుల నిర్వహణతో పాటు మౌలిక అవసరాలు ఎక్కడ రాజీ పడకుండా ఏర్పాటు చేశారన్నారు. నాలుగు రోజులు పాటు సాయంత్రం జరిగే క్లాసులకు హాజరయ్యే వారికి ఉచితంగా పలహారం, బాదంపాలు, మూడు రోజులు పాటు ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగే క్లాసులు హాజరయ్యే అందరికీ మధ్యాహ్నం భోజనం వంటివి సమకూరుస్తున్నారు. మీకోసం దాదాపు 50 లక్షల వరకు ఖర్చు పెడుతున్నారని దీనిని దృష్టిలో ఉంచుకొని ఆయనకి ఎల్లప్పుడూ రుణపడి ఉండాలి అన్నారు. చదువుకు ఎంత సొమ్ము అయినా వెనకాడనవసరం లేదని, ఇదే సమయంలో లగ్జరీకి, ఇతర తాత్కాలిక ఆనందాలకు రూపాయి ఖర్చుపెట్టిన అనవసరమన్నారు. ఈ మూడు నెలలు మీరంతా కష్టపడితే జీవితమంతా సుఖపడవచ్చునని పూర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల ప్రిన్సిపల్ డి. నాగలింగేశ్వరరావు, కోఆర్డినేటర్ దీప్తి అప్పారావు, ట్రస్టు సభ్యులు బొక్క రమాకాంత్ ,పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, పీతల శ్రీనివాస్, గుమ్మల్ల వీరస్వామి, రావూరి విజయ్ కుమార్ , బిరుదు కోట శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌ను సొంత పార్టీ నేతలే నమ్మడం లేదు



గణపవరం (చైతన్యరథం): ఈనెల 27వ తేదిన జరగనున్న ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల శాసనమండలి సభ్యుని ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు కోరారు. శనివారం గణపవరం మండలంలో గల బూత్ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నాయకుల సమావేశం గణపవరం మండలం పిప్పర గ్రామంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు ఇందుకూరి రామకృష్ణంరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ... బూత్‌స్థాయి నుంచి ప్రతిఒక్కరూ కష్టపడి పనిచేయాలని కోరారు. పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసేలా చూడాలని కోరారు. టీడీపీతో రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, కూటమి ప్రభుత్వం గడిచిన ఏడు నెలల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. తన పాలనలో ఘోరమైన తప్పులు చేసిన జగన్... ఇప్పుడు ఏం తెలియనట్లు జగనన్న 2.0 అంటూ వ్యాఖ్యానించడం వింతగా ఉందన్నారు. జగన్‌ను సొంత పార్టీ నేతలే నమ్మే పరిస్థితి లేదని, అలాంటి వ్యక్తి టీడీపీపై ఆరోపణలు చేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో పుప్పాల హరీష్, గణపవరం మండలం జనసేన అధ్యక్షులు తోట శ్రీను, మండలం నాయకులు మరియు బూత్ ఇంచార్జులు, గ్రామ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపేట నియోజకవర్గంలో భారీ మెజారిటీ సాధించాలి



కొత్తపేట (చైతన్యరథం): ఈ నెల 27న జరగనున్న ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొత్తపేట నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ... పట్టభద్రులంతా ఎన్డీయే కూటమి అభ్యర్థికి పట్టంకట్టాలని కోరారు. గ్రామంలో పట్టభద్రులను కలిసి తమ ఓట్లను పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. కూటమి నాయకులంతా కలిసి కట్టుగా పని చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశించిన విధంగా పేరాబత్తుల రాజశేఖరాన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని సత్యానందరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముమ్మిడివరంలో టీడీపీ నేతల సుడిగాలి పర్యటన



ముమ్మిడివరం (చైతన్యరథం): నియోజకవర్గం కాట్రేనికోన మండలం పల్లంకుర్రు పంచాయితీ పరిధిలో చీకురుమెల్లివారిపేట, జైభీమ్ నగర్, మొక్కలతిప్ప, సాపేవారిపేట, కామరాజు చెరువు, బొంతువారిపేట తదితర గ్రామాల్లో శనివారం ఉమ్మడి ఈస్ట్ మరియు వెస్ట్ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం మాజీ జెట్పీటీసీ సభ్యులు, పల్లంకుర్రు గ్రామకమిటీ అధ్యక్షులు ఇసుకపట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కాట్రేనికోన మండలం ఉమ్మడి ఈస్ట్ - వెస్ట్ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాట్రేనికోన మండలం ఇన్‌ఛార్జ్ వెంట్రు సుధీర్ పర్యవేక్షణలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. గ్రాడ్యుయేట్ ఓటర్లు ఇంటికి వెళ్ళి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరంకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజర్టీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లంకుర్రు మాజీ సర్పంచ్ ఇసుకపట్ల రాంబాబు, మహిళా విభాగం సాపేరావు, ఇసుకపట్ల గోవింద్, వరసాల రాంప్రకాష్, చీకురుమెల్లి రాజశేఖర్, వాకపల్లి అప్పారావు, ఇసుకపట్ల జయంతిరావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి అభ్యర్థి గెలుపుకై టీడీపీ నేతల ప్రచారం



రాజమండ్రి (చైతన్యరథం): ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆదేశానుసారం శనివారం శాటిలైట్ సిటీ సీ బ్లాక్ నందు టీడీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో టీడీపీ యువ నాయకులు గోరంట్ల రవిరామ్ కిరణ్ నియోజకవర్గ పరిశీలకురాలు తెజోవతి, టీడీపీ మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి, రాజమహేంద్రవరం రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మత్సేటి ప్రసాద్, గ్రామ అధ్యక్షులు దారా అన్నవరం, ఎమ్మెస్ఆర్, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు జి.నాగేంద్ర, బీజేపీ నాయకులు మన్యం శ్రీను తదితర నాయకులతో కలిసి పట్టభద్రుల ఓటర్స్ ఇంటింటికి వెళ్ళి కూటమి ఉమ్మడి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్‌కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు బండారు సత్తిబాబు, నిచ్చినకోళ్ల సత్తిబాబు, బైరెడ్డి సరోజినీ దేవి, పాలపర్తి రత్నం చౌడాడ లాజర్, గోగుల లక్ష్మీ, మునమ్మ, గెద్దడా కృష్ణ బిలకుర్తి శ్రీను అలంకార్ శ్రీను మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రాజశేఖర్ గెలుపుకు సమైక్యంగా పనిచేద్దాం : ఎమ్మెల్యే రోషన్



చింతలపూడి (చైతన్యరథం): పట్టభద్రుల ఎన్నికల కూటమి అభ్యర్థిగా రాజశేఖర్ గెలుపు కోసం సమైక్యంగా పనిచేద్దామని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం చింతలపూడి, లింగపాలెం మండలాల బీజేపీ కేడర్‌తో ఎమ్మెల్యే రోషన్ కుమార్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్సీ రాజశేఖర్ గెలుపుకు ప్రతిఒక్కరూ సమిష్టిగా కలిసి పనిచేయాలని కోరారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే రోషన్ కుమార్ కూటమి నాయకులతో సమన్వయంగా వ్యవహరించడం తమకు ఎంతో సంతృప్తి కలిగించిందని పలువురు కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయడం అభినందనీయమని బీజేపీ కేడర్ హర్షం వ్యక్తం చేసింది. తెలుగుదేశం పార్టీ కేడర్‌తో పాటుగా... బీజేపీ కార్యకర్తలకు కూడా తగిన ప్రాధాన్యత కల్పించాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో అందుకు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ పథకాలలో కూడా తమకు సముచిత స్థానం కల్పించాలని ఎమ్మెల్యేని నాయకులు కోరారు. నియోజకవర్గ అభివృద్ధి, పలు గ్రామాల్లో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ప్రజల్లో సంతృప్తిని ఇచ్చిందని నేతలు పేర్కొన్నారు. నియోజవర్గంలో ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు మరియు చింతలపూడి ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి చేయాలని పలువురు కోరారు. రోడ్లు, అభివృద్ధి చేయాలని పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమలకు వెళ్లే రహదారిని మరింత అభివృద్ధి చేయాలని కోరగా... అందుకు శాసనసభ్యులు సానుకూలంగా స్పందించారు. లినియోజకవర్గంలో యువతకు ఉపాధి కల్పించడానికి పరిశ్రమల ఏర్పాటు, ఆర్థిక చేయూత అందించే కార్యక్రమాలు, పెద్దఎత్తున చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే రోషన్ తెలిపారు.

# సమస్యలు వింటూ... భరోసానిచ్చిన ఎమ్మెల్యే నసీర్

**●గుంటూరు తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజాదర్బార్**



గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా మారింది. ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా కొలిక్కిరాని సమస్యలకు ఒక సమాధానం దొరికింది. గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రజాదర్బార్.. ప్రజల గుండెకు భరోసా ఇచ్చింది. అధైర్య పడొద్దు అండగా ఉంటామంటూ ఎమ్మెల్యే నసీర్ ప్రతి ఒక్కరికీ భుజం తట్టి గుండె ధైర్యమిచ్చారు. ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే ఇచ్చిన కొండంత హామీతో ఆనందంగా తిరిగి వెళ్లారు. ప్రజా దర్బార్ లో సుమారు వంద మందికిపైగా తమ సమస్యలను నివేదించారు. అయ్యా గత ప్రభుత్వంలో అన్యాయంగా పెన్షన్లు,రేషన్ కార్డు తీసేశారు. మళ్లీ ఇప్పించండయ్యా అంటూ ఒకరు. మా కాలనీలో రోడ్లు లేవయ్యా.. మీరే పట్టించుకోవాలి అంటూ మరొకరు. నిలువ నీడ లేక అద్దె ఇళ్లలో అల్లాడుతున్నాం. ఆదుకోండయ్య అంటూ మరొకరు ఇలా సుమారు వంద మందికిపైగా అర్జీలు అందజేశారు. వీటన్నింటినీ ఎమ్మెల్యే నసీర్ సావధానంగా ఆలకించారు. ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పేదల కోసమే పని చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. తూర్పు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్‌కు వచ్చిన ప్రతి ఒక్కరికీ భరోసా కల్పించామని చెప్పారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కొద్ది నెలల్లోనే అభివృద్ధి పరుగులు పెడుతోందని తెలిపారు. ఇటు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూనే, మరో వైపు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నామని వెల్లడించారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో భారీ మెజారిటీ సాధించాలి

**●రాష్ట్రాభివృద్ధి కోసం పెద్దల సభకు ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను పంపించాలి**



గన్నవరం (చైతన్యరథం): ఏపీ అభివృద్ధి పూర్తి స్థాయిలో జరగాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించాలని గన్నవరం నియోజకవర్గ టీడీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షకులు కోటా వీరబాబు పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణ-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ మండల పాత తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పోలింగ్ బూత్ ఇన్చార్జిలు మరియు ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షకులు మరియు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు చైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్తిస్థాయి అభివృద్ధి జరగాలన్న, పూర్వ వైభవం రావాలన్న కూటమి అభ్యర్థి అలపాటి రాజేంద్రప్రసాద్ ఘనవిజయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఏడునెలల క్రితం ఎంత ఉత్సాహంగా ఓటు హక్కు వినియోగించుకున్నారో పట్టబద్దులు ఎన్నికల్లో కూడా అత్యధికలు ఓటింగ్‌లో పాల్గొని ఆలపాటికి గన్నవరం నియోజకవర్గంలో మంచి మెజారిటీ సాధించి శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు మరింత బలాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## పట్టభద్రుల ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని కల్పించాలి : కన్నా లక్ష్మీనారాయణ



సత్తెనపల్లి (చైతన్యరథం): నకరికల్లు మండల పార్టీ ఆఫీస్ నందు ఉమ్మడి కృష్ణ గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల నకరికల్లు మండల ఆత్మీయ సమావేశ కార్యక్రమంలో శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ పరిశీలకులు తాతా జయప్రకాశ్ నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... కూటమి అభ్యర్థి ఆలపాటి రాజాని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. సత్తెనపల్లి నియోజకవర్గ నుంచి అత్యంత భారీ మెజారిటీని అందించే దిశగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఓటు వేసే విధానాన్ని ప్రతి ఒక్క ఓటరుకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే అభివృద్ధి వికేంద్రీకరణ చేసి చూపించిన కూటమి ప్రభుత్వం... ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ తొలగించిన వెంటనే మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాల రూపకల్పన చేయబోతున్నారు. నాయకులు కార్యకర్తలు అందరూ ప్రతి ఒక్కరి ఓటు కూటమికి పడేలా కృషి చేయాలి అన్నారు. ప్రతిరోజు మీకు కేటాయించిన 30 నుంచి 40 మంది ఓటర్లను కలిసి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు గురించి వివరించాలి. జరగబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు విద్యావంతులు మరియు మేధావులు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలి. అత్యధిక ఓట్లు మెజారిటీ వచ్చేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. ప్రతిభవంతులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలి... ప్రతి గ్రాడ్యుయేట్ ఓటుహక్కును వినియోగించుకోవాలి. ఇచ్చిన ప్రతి ఒక్క హామీ రానున్న రోజుల్లో అమలు చేస్తాం. వ్యవస్థలన్ని నిర్వీర్యం చేసిన వ్యక్తి జగన్... విద్యావంతులకు ఉద్యోగాలు లేకుండా చేసింది జగన్... విద్యా వ్యవస్థల్ని నాశనం చేసిన ఘనత గత ప్రభుత్వానికి చెందుతుంది. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ కూడా ఉద్యోగం అవకాశాలు కల్పించలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన ఎనిమిది నెలలోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది. ప్రతిభవంతులు మేధావులు అందరూ కూడా... జరగబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తోటి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్నా రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ కూటమి నేతలు పాల్గొన్నారు

## అలపాటి రాజేంద్రప్రసాద్‌ని గెలిపించాలి : నక్కా ఆనందబాబు



చీరాల (చైతన్యరథం): కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల కూటమి బలపరిచిన పట్టభద్రుల అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం చీరాల పట్టణంలోని వీఆర్ఎస్ అండ్ వైఆర్ఎన్ కాలేజీ టీచర్స్, ప్రైవేట్ టీచర్స్, పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని మాజీ మంత్రి, వేమూరు నియోజకవర్గ శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అభ్యర్థించారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని, రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కూటమి నేతలు కలిసికట్టుగా పనిచేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక నిలయంగా గుడివాడ : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము



గుడివాడ (చైతన్యరథం): ఆలయాలకు నిలయమైన గుడివాడ... ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతుందని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణం గణేష్‌నగర్ కాలనీలో అత్యంత వైభవంగా జరిగిన త్రిశక్తి త్రిమూర్త స్వరూప శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి నూతన ఆలయ మరియు విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము శనివారం ఉదయం పాల్గొన్నారు. ముందుగా వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య దేవస్థానంలో ప్రతిష్టించిన దేవతామూర్తుల విగ్రహాలకు ఎమ్మెల్యే రాము ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి,హోమ పూజల్లో పాల్గొన్నారు.
అనంతరం ఎమ్మెల్యే రాముకు వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందచేయగా... దేవస్థాన కమిటీ పెద్దలు ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.... గుడులకు నిలయమైన గుడివాడలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన శ్రీసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానంలో వైభవోపేతంగా జరుగుతున్న విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక కేంద్రంగా గుడివాడ బాసిల్లుతుందని... గుడివాడలో ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు తాను అన్ని విధాలుగా సహకరిస్తానని ఆయన పేర్కొన్నారు. శ్రీ సిద్ధి వినాయక స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే రాము ఆకాంక్షించారు. నూతన దేవస్థాన విగ్రహ ప్రతిష్ట వేడుకల్లో గుడివాడ జనసేనపార్టీ ఇన్‌ఛార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహన్రావు, యక్కలి మణిదీప్, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు కోటేశ్వరరావు, కార్యదర్శి వెంకటేశ్వరరావు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి లక్ష్యం



గుంటూరు (చైతన్యరథం): ప్రజా సమస్యలు పరిష్కారమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తాడికొండ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం గడిచిన ఏడు నెలల్లో రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు విశేషంగా కృషి చేస్తుందన్నారు. శనివారం గుంటూరులోని జేకేసీ కాలేజీ రోడ్‌లో ఉన్న నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో తెనాలి శ్రావణ్‌కుమార్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.
పలు సమస్యలకు అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి పరిష్కరించాలని ఆదేశాలు జారీచేశారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని దోచుకోవడమే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిందని, దగాపడిన ఏపీని నిలబెట్టేందుకు సీఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. జగన్ 2.0 అంటూ వారి కార్యకర్తలను కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని, వాస్తవానికి జగన్‌ను ఆ పార్టీ నేతలే నమ్మడం లేదన్నారు.

## కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి గొట్టిపాటి

నరసరావుపేట (చైతన్యరథం): మండలం ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ తిరునాళ్ల సమీపంలో ఉండగా ఈ సందర్బంగా విద్యుత్ శాఖ మంత్రి వర్యులు,గొట్టిపాటి రవికుమార్ ఎంపీ, లావు కృష్ణ దేవరాయలు నరసరావుపేట శాసనసభ్యులు, చదలవాడ అరవిందబాబు చిలకలూరిపేట శాసనసభ్యులు, ప్రత్తిపాటి పుల్లారావు కూటమి నేతలు కోటప్పకొండపై శనివారం పర్యటించారు. త్రికోటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కొండపై జరిగే పనులను పరిశీలించారు సంబంధించిన ఏర్పాట్లు గురించి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎంపీ లావు కృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అరవిందబాబు, ఎమ్మెల్యే పుల్లారావు చర్చించారు. లక్షలాదిగా కోటప్పకొండ తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పలు సూచనలు చేసుకున్నారు. కోటప్పకొండ తిరునాళ్లను ఘనంగా నిర్వహించడంపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి హయాంలో పల్లెల పునఃనిర్మాణం

## పాటూరులో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు - పాల్గొన్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



కోవూరు, (చైతన్యరథం): నియోజకవర్గంలోని పాటూరులో పలు అభివృద్ధి పథకాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. శనివారం ఒక్క పాటూరు గ్రామంలోనే, సుమారు 65 లక్షల రూపాయలతో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయి.నియోజకవర్గంలోని కోట్లాది రూపాయలతో కొత్త రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణాలతో గత ఐదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని గ్రామాల పునఃనిర్మాణం జరుగుతోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శనివారం పాటూరు గ్రామంలోని కామక్షమ్మ కాలనీలో నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను ప్రారంభించారు. 23 లక్షల 94 వేలతో నిర్మించిన రైతు సేవా కేంద్రం, అలాగే 20 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను కూడా ప్రారంభించి, ప్రజా ప్రయోజనార్థం అందుబాటులోకి తెచ్చారు. నేతన్నల కోసం నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కృషి మేరకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో సుమారు 76 లక్షల 32 వేల రూపాయలతో, మినీ క్లస్టర్ ఏర్పాటయింది. ఈ క్లస్టర్ ఏర్పాటు ద్వారా చుట్టూ ఉన్న గ్రామాలలో దాదాపు 250 కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. మన ముఖ్యమంత్రి చంద్రబాబు సుపరిపాలనలో అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో అందిస్తూ, ఇది చేతల ప్రభుత్వం కానీ, మాటల ప్రభుత్వం కాదు అని మళ్ళీ మళ్లీ రుజువు చేసుకుంటున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# రూరల్ నియోజకవర్గానికి రుణపడి ఉన్నాం

## ఎమ్మెల్యే కోటంరెడ్డి సోదరులు

నెల్లూరు, (చైతన్యరథం): రూరల్ ప్రజలు తమపై మరింత బాధ్యత అప్పగించారని టీడీపీ నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి వెల్లడించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 28వ రోజు గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమం దొంతాలి గ్రామంలో ప్రారంభమైంది. దొంతాలి గ్రామంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూనే పరిష్కా మార్గాలను అన్వేషిస్తున్నారు.ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తే ప్రజల వాస్తవిక సమస్యలు తెలుస్తాయని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి స్ఫూర్తితో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించానన్నారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ముచ్చటగా మూడోసారి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి భారీ మెజార్టీ ఇచ్చిన రూరల్ ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు. సమస్యలను సత్వరం పరిష్కరించడం ద్వారా రుణం తీర్చుకుంటామని రెడ్డి చెప్పారు.



# ఇక ప్రజాదర్బార్.. మా క్యాంపు కార్యాలయాల్లోనే

## - మార్కపురం ఎమ్మెల్యే నారాయణరెడ్డి వెల్లడి



మార్కాపురం. (చైతన్యరథం): మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లో తెలుగుదేశం పార్టీ కార్యాలయం(ఎమ్మెల్యేలు క్యాంప్ కార్యాలయం)లో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సమక్షంలో శనివారం ప్రజాదర్బార్ 'కార్యక్రమం నిర్వహిం చారు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్య లకు అర్జీలు ఎమ్మెల్యేకు సమర్పించారు. అప్పటి కప్పుడే కొన్ని సమస్యలకు అధికారులు పరిష్కారం చూపి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లా డుతూ ప్రజాదర్బార్ కార్యక్రమం సీఎం చంద్రబాబు నుండి స్ఫూర్తి పొంది ఈ కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు. ప్రజలు చిన్న సమస్యలకే మంగళగిరికి వెళ్లకుండా ఇక్కడికిక్కడే పరిష్కారం చూపిస్తామని అన్నారు. ప్రజాదర్బార్ కార్యక్రమా లకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని కొన్ని సమస్యలను ఇక్కడికిక్కడే పరిష్కారం చూపామని కొన్నిటికి త్వరలోనే అధికారులు పరిష్కారం చూపిస్తారని అన్నారు. ఇక ప్రతి శనివారం ఇదే క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తామని ప్రజలు ఏ సమస్యలు ఉన్న తమ దృష్టికి అధికారులు దృష్టికి తీసుకురావా లన్నారు. శనివారం జరిగిన ప్రజాదర్బార్‌లో మొత్తం 140అర్జీలు వచ్చాయని వాటిలో 49అర్జీలు మార్కాపురం పట్టణం, 41అర్జీలు మార్కా పురం మండలం నుండి, 31అర్జీలు కొనకనమిట్ల మండలం నుండి, 19అర్జీలు పొదిలి మండలం నుంచి వచ్చాయని ఎమ్మెల్యే వెల్లడించారు.

# ప్రజల సమస్యలు పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యం

## - పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్



పూతలపట్టు (చైతన్యరథం) : చిత్తూరులోని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ కార్యాలయంలో ప్రజల సమస్యలు పరిష్కారమే నా ప్రథమ కర్తవ్యంగా గ్రీవెన్స్ డే ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ప్రతి అంశాన్ని స్పష్టంగా పరిశీలించిన ఎమ్మెల్యే కొన్ని సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించగా, మరికొన్ని సమస్యలకు స్పష్టమైన సమాధానాలు ఇచ్చారు. ప్రజా సమస్యలను ఓపికగా విని, వాటి పరిష్కారానికి తక్షణమే సంబంధిత శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం నుండి 386 మందికి పైగా ప్రజలు తమ విన తులను ఎమ్మెల్యేకు అందజేశారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాల అమలు, ఆసుపత్రి వైద్య ఖర్చుల కోరకు, శ్మశాన వాటికకు దారి సమస్య, ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలు, భూవివాదాలు, వంటి సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి శనివారం ప్రజల నుండి ప్రతి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిశీలించి, తక్షణమే చర్యలు చేపట్టడం కోసం గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నాం అని ఆయన తెలియజేశారు. ప్రజల విశ్వాసమే మా బలం వారికి ఉన్న సమస్యలు పరిష్కారమయ్యే వరకు నేను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యలను గమనించడం, వాటికి పరిష్కార మార్గాలను కనుగొనడం మా కర్తవ్యమని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం ప్రజల్లో ఉండాలన్నదే ముఖ్యమంత్రి అభిలాష అని, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమ కోసం రోజుకు 18 గంటల పాటు కష్ట పడుతున్న సీఎం చంద్రబాబు నాయుడు గ్రామాలు సుభిక్షంగా ఉండటం కోసం ప్రజా ప్రతినిధులు ప్రజల సమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ముఖ్యమంత్రి సూచించడం జరిగిందన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా పని చేస్తున్నట్లు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ ప్రజలను ఉద్దేశించి తెలిపారు.

# కావలిని కనకపట్నం చేసే సత్తా ఉన్న ఎమ్మెల్యే కావ్య

## -నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి



కావలి (చైతన్యరథం): ప్రజల కష్టాలు తెలిసిన వ్యక్తిగా, ప్రజా ఎమ్మెల్యేగా కావ్య నిలిచిపోతారని నుడా చైర్మన్ కోటంరెడ్డి పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో కావలి నియోజకవర్గాన్ని నాశనం చేశారన్నారు. ఇప్పుడిప్పుడే కావలి గాడిలో పడుతోందన్నారు. యువ కలెక్టర్ జిల్లాకు ఉండటం అందరి అదృష్టమన్నారు. ఆయన సహకారంతో నుడాను అభివృద్ధి చేసుకుంటానన్నారు. కావలి ఇందిరమ్మ నగర్‌లో సిమెంట్ రోడ్డు శంకుస్థాపనలో నుడా చైర్మన్ కోటంరెడ్డి పాల్గొన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు తెలిసిన వారే.. వారి సమస్యలను తీర్చగలరన్నారు. ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ద్వారానే కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అన్నారు.. బీదారవిచంద్ర, కావ్య కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కావలి కనకపట్నంగా మారబోతుందని వ్యాఖ్యానించారు.. కావలిలోని వెంగళ్ రావు నగర్ లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, కలెక్టర్ ఆనంద్ తో కలిసి కోటంరెడ్డి పాల్గొన్నారు. వెంగళరావు నగర్‌లో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు.. అనంతరం కొత్త శివాలయం నుంచి ఇందిరమ్మ కాలనీ వరకు రూ. 1.60 కోట్లతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి మాట్లాడుతూ నుడా నుంచి కావలి నియోజకవర్గానికి మూడు కోట్ల రూపాయల నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఎంఐజీ లేవుట్స్ డెవలప్ చేస్తున్నామని తెలిపారు. యువ కలెక్టర్ ఆనంద్ సహకారంతో నుడా పరిధిలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు.. కావ్య కృష్ణారెడ్డిని గెలిపించుకున్నప్పుడే కావలి అభివృద్ధికి పునాది పడిందని కోటంరెడ్డి అన్నారు. కావలిని అభివృద్ధి చెయ్యాలనే పట్టుదల ఎమ్మెల్యేలో ఉందన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ జహీర్ పిరిగల నవీన్ పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

## టీడీపీ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి

రాయచోటి, (చైతన్యరథం): ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గం టీడీపీ నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజకవర్గంలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని ప్రజాదర్బార్ ద్వారా పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి స్వీకరించారు.

**చంద్రగిరిలో...**

చంద్రగిరి, (చైతన్యరథం): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. అంతకుముందు ఆయన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల వద్ద నుండి స్వీకరించిన అర్జీలను పరిశీలించి త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శనివారం చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.





## గొందిరెడ్డిపల్లి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో..

# సమస్యలు పరిష్కరించండి

- ఎమ్మెల్యే పరిటాల సునీతకు పారిశ్రామిక వేత్తల విజ్ఞప్తి
- ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో అరటి మొక్కల ల్యాబ్‌ను పరిశీలించిన సునీత
- నీరు, ఐలా ఆమోదం, విద్యుత్, స్టాంప్ డ్యూటీ మినహాయింపుపై ఎమ్మెల్యేకు విజ్ఞప్తి
- అధికారులతో మాట్లాడి సమస్యల్ని పరిష్కరిస్తానని సునీత హామీ






రాప్తాడు, (చైతన్యరథం) : మండలంలోని గొందిరెడ్డిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఏపీఐఐసీ ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీతకు చిరు పారిశ్రామికవేత్తలు విజ్ఞప్తి చేశారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న ఎలైట్ బయోటెక్నాలజీస్ అరటి మొక్కల ల్యాబ్‌ను ఎమ్మెల్యే సునీత సందర్శించారు. అరటి మొక్కలను తయారుచేసే విధానాన్ని, అది రైతులకు ఏ విధంగా ఉపయోగపడుతుందన్న అంశాల గురించి తెలుసుకున్నారు. ఇజ్రాయేల్ నుంచి దిగుమతి చేసుకున్న వాటితో ఇక్కడ అరటి మొక్కలు తయారు చేస్తున్నట్టు ఎలైట్ చైర్మన్ రాఘవేంద్ర తెలిపారు. మొత్తం 8 రకాల అరటి మొక్కలను ఇక్కడ తయారు చేసి 10నెలల పాటు పెంచుతామని, ఆ తర్వాత నర్సరీలో మూడు నెలల పాటు పెంచి, ఒక సంవత్సరానికి సుమారు 30లక్షల వరకు అరటి మొక్కలను రైతులకు అందిస్తామని తెలిపారు. అరటి మొక్కలు తయారీ విధానాన్ని ఆమె ఆసక్తిగా తిలకించారు. అనంతరం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న పారిశ్రామిక వేత్తలతో ఆమె సమావేశమయ్యారు. ప్రస్తుతం ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో ఉన్న పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మొత్తం 50ఎకరాల్లో ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఉండగా.. ఇందులో 26.6ఎకరాలు వినియోగంలో ఉందన్నారు. 319 ప్లాట్లు వేశారని.. 239ప్లాట్లు వినియోగిస్తున్నట్టు తెలిపారు. 18యూనిట్లు ఇప్పటికే నడుస్తున్నాయని.. మరికొన్ని యూనిట్లు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. అయితే ఇక్కడ 30మంది పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు నడిపేందుకు రకరకాల సమస్యలు ఉన్నట్టు చెప్పారు. ఇందులో ప్రధానంగా నీరు, విద్యుత్ సమస్యలు ఉన్నట్టు ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం పరిశ్రమలకు అవసరమైన నీరును బోర్ల ద్వారా తీసుకుంటున్నామన్నారు. అయితే భూగర్భజలాలు తగ్గిపోవడంతో నీటి సమస్య ఉత్పన్నమవుతోందన్నారు. గొందిరెడ్డిపల్లి చెరువుకు పూర్తి స్థాయిలో నీరు వస్తే భూగర్భజలాలు పెరగడంతో పాటు పైప్‌లైన్ వేసుకోవచ్చన్నారు. మరోవైపు ప్రస్తుతం ఉన్న విద్యుత్ లైన్ల ద్వారా సరఫరా అయ్యే విద్యుత్ ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. తరచూ పవర్ కట్, లోఓల్టేజి సమస్య వస్తోందన్నారు. దీని వలన పరిశ్రమలు పూర్తి స్థాయిలో నడవటం లేదన్నారు. అందుకే ఇక్కడ సబ్ స్టేషన్ నిర్మాణం చేపడితే మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) ఆమోదం గత సంవత్సరం నుంచి పెండింగ్ లో ఉందన్నారు. పంచాయతీరాజ్ విభాగంలో ఈ ఫైల్ ఉందని తెలిపారు. దీనిని త్వరగా పూర్తి చేస్తే.. మాకు సొంతంగా హక్కులు వస్తాయన్నారు. గతంలో టైటిల్ డీడ్‌ల డిపాజిట్‌పై చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ వెయ్యి రూపాయలు మాత్రమే ఉండేది. కానీ ఇప్పుడు ప్రభుత్వం నుంచి ఆదేశాలు కానీ, జీఓ లేనప్పటికీ రిజిస్ట్రేషన్ శాఖ అధికంగా ఫీజు వసూళ్లు చేస్తోందన్నారు. దీనిపై స్పష్టమైన ఆదేశాలు వచ్చేలా చూడాలన్నారు. మరోవైపు రామినేపల్లి గ్రామం నుంచి ఇండిస్ట్రియల్ ఎస్టేట్ వరకు 80 అడుగుల అప్రోచ్ రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఉన్న రోడ్డు చాలా చిన్నదిగా ఉండటం వలన రవాణాకు ఇబ్బంది ఏర్పడుతోందన్నారు. వీటిన్నింటిపై ఎమ్మెల్యే సునీత సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కొత్తగా మరో ఇండస్ట్రియల్ పార్కు వచ్చేలా చూస్తామన్నారు. అయితే ఇక్కడ ఏర్పాటు చేస్తున్న యూనిట్స్‌లో స్థానికులకే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ చక్రం తిప్పిన చంద్రబాబు

### ఆయన ప్రచారం చేసిన ప్రాంతాల్లో బీజేపీ గెలుపు - మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి ,(చైతన్యరథం) : అభివృద్ధి చేసే బీజేపీకే ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై మాజీమంత్రి పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో శనివారం మీడియాతో మాట్లాడారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంపై ప్రధాని నరేంద్ర మోడీ పాలనపై ప్రజలు ఎంతో విశ్వాసం ఉంచారని అందుకే డీల్లీ ఓటర్లు బీజేపీకి ఓటు వేసి అత్యధిక స్థానాలను అందించిన ఢిల్లీ ప్రజలను అభినందిస్తూ వారికి మాజీ మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. డిల్లీలో 27 ఏళ్లు తర్వాత బీజేపీకి ఆ రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారని అందుకు ప్రధాన కారణం దేశంలో జరుగుతున్న అభివృద్ధేనని అన్నారు. ప్రపంచ దేశాలన్నీ ప్రధాని నరేంద్ర మోడీ పాలనపై దృష్టి సారించారని పేర్కొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు చేసిన ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో అన్నిచోట్ల బీజేపీ అభ్యర్థులు గెలుపొందారని గుర్తు చేశారు. ఆ ప్రాంత ప్రజలు ఎంతో మంచి ఆలోచన చేసి అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకున్న ఢిల్లీ ప్రజలు ఎంతో తెలివిగలవారని కొనియాడారు. భవిష్యత్తులో దేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వాలతోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలు భావిస్తున్నారని అందుకు ఢిల్లీ తీర్పే ఉదాహరణ అని పేర్కొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ విషయంలో.. ఉదాత్తంగా స్పందిస్తున్న సీఎం చంద్రబాబు

### చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత



అనంతపురం, (చైతన్యరథం) : క్లిష్టతరమైన సమయాల్లో ఆరోగ్యశ్రీ వర్తించని వారిని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ప్రభుత్వం ఆదుకుంటోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఐదుగురికి ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సలు పొందిన వారికి ఈ సాయం అందింది. ఇందులో ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మంగలి రామకృష్ణకు రూ.73,961, అనంతపురం రూరల్ మండలం మన్నీల గ్రామానికి చెందిన అన్నగిరి నారాయణస్వామికి రూ.78,819, కామారు పల్లి గ్రామానికి చెందిన బండి చంద్రశేఖర్ కు రూ.93,162, కొడిమి గ్రామానికి చెందిన బ్యాళ్ల లింగమ్మకు రూ. 37,030, రాప్తాడు మండలం బుక్కచెర్ల గ్రామానికి చెందిన అవిలిగొండ పార్వతికి రూ.20వేల రూపాయల చెక్కులు అందజేశారు. మొత్తం రూ.3,02,972 రూపాయలు సీఎంఆర్ఎఫ్ ద్వారా పేదలకు అందించారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో చెక్కులు అందజేయగా.. వారు ఎమ్మెల్యే సునీతకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సీఎంఆర్ఎఫ్ కింద సాయం చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో ఎంతో ఉదారంగా స్పందిస్తున్నారని అన్నారు. పేద ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్

### మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తి, (చైతన్యరథం) : ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రజా గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో ప్రజా ఫిర్యాదుల దినోత్సవాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి నెల 15 రోజులకు ఒకసారి ఇలాంటి గ్రీవెన్సులు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కారానికి తక్షణం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండా గ్రామాల్లో ఎక్కువ విద్యుత్ సరఫరాలో ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు వచ్చిందని అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకొని ప్రజలకు ఆటంకం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించాలని రైతులకు సకాలంలో వ్యవసాయానికి కావలసిన ట్రాన్స్ఫార్మర్లను అందించాలని కోరారు. కొత్తగా పెన్షన్లు ఇవ్వలేదని త్వరగా మంజూరు అయ్యేలా చూడాలని కొంతమంది వృద్ధులు వితంతు మహిళలు మాజీ మంత్రికి తప్పకుండా అర్హులందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

గ్రామాల్లో ఎక్కువగా భూ సమస్యలు వివాదాలు ఎక్కువ ఉన్నాయని వీటి పరిష్కారం కోసం రెవెన్యూ యంత్రాంగం తో పాటు పోలీస్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకునే విధంగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు .ప్రజా గ్రీవెన్స్‌కు ఎక్కువగా భూ సమస్యలే అధికంగా వచ్చాయి. అంతేకాకుండా త్రాగునీరు, విద్యుత్,రోడ్లు డ్రైనేజీ,ఇంటి స్థలాలు, పట్టాలు,నూతన గృహాలు, పింఛన్లు మంజూరు చేయాలని నియోజవర్గ ప్రజలు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి విన్నవించారు. గ్రీవెన్స్ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున ప్రజలు తమ సమస్యలు పరిష్కారం కోసం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి తరలివచ్చారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వ్యక్తిగత కారణాల కారణంగా హాజరు కాకపోవడంతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు అర్జీలు అందజేశారు. కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు మండల కన్వీనర్లు విజయకుమార్ , మల్లి రెడ్డి, మైలె శంకర్, సామకోటి ఆదినారాయణ ,పుట్టపర్తి పట్టణ టిడిపి యువ నాయకుడు రామారావు, మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ నాయక్, చెన్నకేశవులు, కేశవ్ నాయుడు, శ్రీరామ్ రెడ్డి ఆదినారాయణ రెడ్డి బొమ్మయ్య పుల్లప్ప, నాగరాజు, సలాం ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీ పీఠం బీజేపీ కైవసం!

## ఆప్‌ను ఊడ్చేసిన కమలదళం

- మొత్తం 70 స్థానాల్లో 48 సాధించి ఘన విజయం
- 22 సీట్లకే ఆప్ పరిమితం
- హ్యాట్రిక్ జీరోలతో చతికిలపడ్డ కాంగ్రెస్
- ఆప్ అగ్రనేతలు కేజ్రీవాల్, సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి
- వెంటాడిన అవినీతి కుంభకోణాలు

న్యూఢిల్లీ: హోరాహోరీగా సాగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ఓటర్లు బీజేపీకి పట్టం కట్టి ఘన విజయాన్ని అందించారు. 70 అసెంబ్లీ స్థానాల్లో అధికారానికి అవసరమైన మెజారిటీ మార్క్ 36 స్థానాలను సునాయాసంగా దాటేసి 48 స్థానాలను గెలుచుకుంది. 22 స్థానాలతో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రెండో స్థానంలో నిలిచింది. కాంగ్రెస్ పార్టీ వరుసగా మూడోసారి కూడా ఒక్కసీటు కూడా గెలుచు కోకుండా హ్యాట్రిక్ 'జీరో'లతో చతికిలపడింది. బీజేపీ ఘనవిజయంతో 27 ఏళ్ల తర్వాత ఢిల్లీలో అధికార పగ్గాలు చేపట్టబోతోంది. కమలదళం హోరులో.. గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆ పార్టీ ఆశలకు బీజేపీ గండికొట్టింది. అంతేకాదు.. అప్ అధినేత కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఆమ్ ఆద్మీ పార్టీలో అగ్రనేతలందరూ ఓడిపోవటం ఆ పార్టీ కి పెద్ద సమస్యగా మారే అవకాశం ఉంది.

స్వయంగా కేజ్రీవాల్ ఓడిపోవడం అంటే ప్రజల్లో ఆయన పలుకుబడి పూర్తిగా తగ్గిపోయినట్లే అనుకోవచ్చు. తాను అవినీతి చేయలేదని నమ్మితే ఓటుతో మద్దతివ్వండి కేజ్రీవాల్ చేసిన ప్రచారం కూడా తేడా కొట్టింది. ఇప్పుడు ఆయన అవినీతికి పాల్పడ్డారని ప్రజలు నమ్మినట్లుగా భావించాల్సి వస్తోంది.

### ఆప్ పాలిట శాపంగా అవినీతి మరకలు

సామాన్యుడినంటూ రాజకీయాల్లోకి వచ్చి, మూడు పర్యాయాలు ఢిల్లీ ముఖ్యమంత్రి పీఠం అధిరోహించిన అరవింద్ కేజ్రీవాల్ ఈ సారి ముందస్తుగానే అభ్యర్థుల జాబితాల విడుదల చేసి ఎన్నికల ప్రచారం ప్రారంభించి, మరిన్ని ఉచిత హామీ పథకాలు ప్రకటించినప్పటికీ బీజేపీ వ్యూహాత్మక ప్రచారంతో కోలుకోలేని దెబ్బకొట్టింది. 2025లో టార్గెట్ ఫిక్స్ చేసుకుని మరీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా టీమ్ అనుకున్న లక్ష్యం సాధించింది. ఢిల్లీ ఎన్నికలకు ముందే ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టడం, మధ్యతరగతి వర్గానికి ఊరట కలిగించడం సహా అందుబాటులో ఉన్న అవకాశాలన్నింటినీ బీజేపీ ఉపయోగించుకుంది. దేశంలోనే కేజ్రీవాల్ అంత అవినీతిపరుడు, అబద్ధాలకోరును చూడలేదంటూ లిక్కర్ స్కామ్, శీష్ మహల్ వివాదాన్ని సమర్ధవంతంగా ప్రచారం చేసింది. బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటికీ ఢిల్లీలో అమల్లో ఉన్న పథకాలను కొనసాగిస్తామని భరోసా ఇచ్చింది. యమునా జలాల్లో బీజేపీ విషం కలిగిందంటూ కేజ్రీవాల్ చివరి నిమిషంలో చేసిన ఆరోపణలను సైతం అంతే దీటుగా తిప్పికొట్టింది. అవినీతికి చరమగీతం పాడతామని, అభివృద్ధికి పట్టం కడతామని ప్రజలను భరోసా ఇవ్వగలిగింది. బీజేపీ 'వికసిత్ ఢిల్లీ సంకల్ప్ పత్ర' మేనిఫెస్టో మంత్రం ఢిల్లీ ఓటర్లపై పనిచేయగా, అవినీతి మరకలు, కుంభకోణాలు ఆప్ పార్టీ పాలిట శాపంగా మారాయి.

### టాప్-3 ఔట్

అసెంబ్లీ ఎన్నికల్లో వెలువడిన ఫలితాలు ఆమ్ ఆద్మీ పారీని ఘోరంగా



దెబ్బతీశాయి. ఆ పార్టీలో టాప్-3లో ఉన్న అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి చవిచూశారు. కేజ్రీవాల్ న్యూఢిల్లీ అసెంబ్లీ నియోజకవర్గంలో 4,089 ఓట్ల తేడాతో ఓట్లతో బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఓడిపోయారు. ఇదే స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు, కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్‌కు 4568 ఓట్లు రావడం గమనార్హం.

మనీష్ సిసోడియా జంగ్‌పురలో బీజేపీ అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో 675 ఓట్ల స్వల్ప తేడాతో ఓడిపోయారు. షాకుర్ బస్తీలో బీజేపీ అభ్యర్థి కర్నాల్ సింగ్ చేతిలో 20,288 ఓట్ల తేడాతో సత్యేందర్ జైన్ ఓడిపోయారు.

ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ.. కాల్కాజ్ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. అది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. బాజపా అభ్యర్థి రమేశ్ బిదూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు.

# అభివృద్ధితో ఢిల్లీ రుణం తీర్చుకుంటాం

## - విజయోత్సవ సంబరాల్లో ప్రధాని మోదీ



ఢిల్లీ: ఢిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటామని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా బీజేపీ శ్రేణులు ఆ పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం సాయంత్రం విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మోదీని గజమాలతో సత్కరించారు. విజయోత్సవ సభలో ప్రధాని మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నుంచి విముక్తి లభించిందని ఢిల్లీ ప్రజలు సంతోషంగా ఉన్నారని, ఢిల్లీ ప్రజల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోందన్నారు. ఢిల్లీలో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు. ఢిల్లీని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం. మా పార్టీపై నమ్మకం ఉంచిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. ఢిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు పెంచి తిరిగిస్తాం. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి ఢిల్లీకి విముక్తి లభించింది. ఇక నుంచి ఢిల్లీలో వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో పరిపాలన సాగుతుంది. ఢిల్లీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు అభినందనలు. నిజమైన విజేతలు ఢిల్లీ ప్రజలే, అడ్డదారుల్లో వచ్చిన వారికి ప్రజలు షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 3 సార్లు మొత్తం సీట్లు మాకే ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం ఉంచారు.

దేశమంతా బీజేపీని దీవించినట్లే...

ఢిల్లీ మామూలు నగరం కాదు.. మినీ భారత్. ఢిల్లీలో గెలిచామంటే దేశమంతా భాజపాను దీవించినట్లే. ఢిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ, మెట్రో పనులు ముందుకెళ్లకుండా ఆప్ నేతలు అడ్డుకున్నారు. ఆయుష్మాన్ భారత్ ప్రయోజనం ఢిల్లీ ప్రజలకు దక్కకుండా చేశారు. అన్నీ ఆలోచించే ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్నారు. ఢిల్లీ అభివృద్ధి కోసం పగలు, రాత్రి పనిచేస్తాం. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చు. మన పనితీరు చూసే అనేక రాష్ట్రాల్లో మళ్లీ మనకే అధికారం కట్టబెట్టారు. హర్యానాలో సుపరిపాలనకు నాంది పలికాం. మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నాం. ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు నాయుడు అభివృద్ధి, సుపరిపాలనతో తన ట్రాక్ రికార్డును నిరూపించుకున్నారు. ఎన్డీయే అంటే అభివృద్ధికి గ్యారంటీ అనడానికి ఇదే నిదర్శనం. సుపరిపాలన ఫలాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు దక్కాయి. ఢిల్లీని వాయుకాలుష్యం, పారిశుద్ధ్య సమస్యలు పీడిస్తున్నాయి. ఢిల్లీని సరికొత్త ఆధునిక నగరంగా మారుస్తామని మోదీ హామీ ఇచ్చారు.

## సీజ్ ది సెక్రటేరియట్!

### ఢిల్లీ ఫలితాల వేళ ఎల్జీ కీలక ఆదేశాలు

ఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) పరాజయం వేళ.. అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీ సచివాలయాన్ని సీజ్ చేయాలని లెఫ్టినెంట్ గవర్నర్ (ఎల్జీ) వీకే సక్సేనా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆయన ఆదేశాల మేరకు జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్ మెంట్ (జీఏడీ).. ముందస్తు అనుమతి లేకుండా ఫైళ్లు, రికార్డులను తొలగించొద్దని అన్ని విభాగాలకు ఉత్తర్వులు జారీ చేసింది. సచివాలయంలోని అన్ని శాఖల ఇన్‌ఛార్జిలు, సెక్రటేరియట్ కార్యాలయాలు, మంత్రుల క్యాంపు కార్యాలయాలకు ఈ ఉత్వర్వులు వర్తిస్తాయని, అన్ని రికార్డులను భద్రపరచడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టంచేసింది. ఈ ఫలితాల వేళ.. ఆదీ బీజేపీ విజయం సాదించిన తర్వాత ఈ నిర్ణయం వెలువడటం చర్చనీయాంశమైంది.

### అవినీతికి వ్యతిరేకంగా పుట్టుకొచ్చి.. అందులోనే కూరుకుపోయి..

# కేజ్రీవాల్ మహాపతనం!

ఢిల్లీ: అవినీతికి వ్యతిరేకంగా మొదలైన ఉద్యమంలోంచి పుట్టుకొచ్చి, వరుసగా మూడు సార్లు ఢిల్లీ ముఖ్యమంత్రిగా అధికారం చెలాయించిన అరవింద్ కేజ్రీవాల్.. చివరికి అదే అవినీతి ఆరోపణలపై ఘోర పరాజయం పాలయ్యారు. 2011లో ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో అవినీతికి వ్యతిరేకంగా జన్ లోక్‌పాల్ వ్యవస్థను తీసుకురావాలని గాంధేయ వాది అన్నాహజారే చేసిన అరవింద్ కేజ్రీవాల్ వెలుగులోకి వచ్చారు. అన్నా హాజరే ఉద్యమంతో ఎదిగి ఆనంతరం ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ని నెలకొల్పి దేశంలో అవినీతి వ్యతిరేక ఉద్యమకారులకు ఆశాకిరణంగా కనిపించారు. ఎమర్జెన్సీ కాలంలో లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఉద్యమం తరహాలో దేశానికి ఆదర్శవంతంగా మారుతాడని ప్రజాస్వామ్యవాదులు ఆకాంక్షించారు. అయితే జన్‌లోక్‌పాల్ అని నినదించిన కేజ్రీవాల్.. మద్యం కుంభకోణంలో ముడుపులు తీసుకున్నారనే ఆరోపణలపై జైలు పాలయ్యారు. అంతే కాకుండా కోట్లాది రూపాయల ప్రజాధనం ఖర్చుబెట్టి తన అధికార నివాసాన్ని మరమ్మతులు చేసుకోవడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి.

ఢిల్లీ ఓటర్లకు దేశంలోని ఇతర ప్రాంతాల ఓటర్లకు చాలా తేడా ఉంటుంది. ఎక్కువ మధ్యతరగతి ఉద్యోగ ఓటర్లతో పాటు దేశం నలుమూలల నుంచి వచ్చిన వారితో సహజంగానే చైతన్యం ఎక్కువగా ఉంటుంది. అందుకనే అవినీతికి వ్యతిరేకంగా కేజ్రీవాల్ సారథ్యంలో ఏర్పడిన ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి వారు మద్దతు ప్రకటించారు. స్థాపితమైన కొద్దినెలల్లోనే 2013లో జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 70 సీట్లకు గాను ఏకంగా 28 సీట్లు గెలుచుకున్నారు. అనంతరం కాంగ్రెస్ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసినా కొద్దికాలానికే పడిపోవడంతో 2015 లో ఎన్నికలు నిర్వహించగా ఏకంగా 67 సీట్లు గెలవడంతో ప్రధాన రాజకీయపక్షాలు ఉలిక్కిపడ్డాయి. తరువాత 2020లో జరిగిన ఎన్నికల్లో 62 సీట్లు గెలుచుకున్నారు. మరోసారి విజయం సాధిస్తామని ఆశిస్తున్న తరుణంలో ఓటమి పాలవడం గమనార్హం. అవినీతి వ్యతిరేక ఉద్యమానికి నేతృత్వం వహించిన అన్నాహజారే అప్పట్లో కేజ్రీవాల్‌ను పార్టీ పెట్టవద్దని కోరారట. అయితే అందుకు భిన్నంగా కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీని నెలకొల్పి ఢిల్లీ అంటే ఆప్‌కి కోటగా మార్చాడు. మూడోసారి సీఎంగా ఉన్న పదవీకాలంలో



ఆప్ అవినీతి ఆరోపణలతో కూరుకుపోయింది. పలువురు మంత్రులతో పాటు సీఎంగా ఉన్న కేజ్రీవాల్ కూడా మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లాల్సివచ్చింది. అవినీతికి వ్యతిరేకంగా ఆవిర్భవించిన పార్టీ ఆదే ఆరోపణల్లో కూరుకుపోవడంపై మీడియాలోనూ, ప్రజల్లోను పెద్ద ఎత్తున చర్చ జరిగింది.

### ప్రజాధనంతో 'శీష్ మహల్

ఢిల్లీ సీఎం అధికార నివాసానికి దాదాపు 33 కోట్ల రూపాయల ప్రజాధనంతో మరమ్మతులు చేపట్టినట్టు 'కాగ్' నివేదిక పేర్కొనడం బీజేపీకి ఆయుధమైంది. మద్యం కుంభకోణంతో పాటు, శీష్ మహల్ అంశాన్ని భారీ ఎత్తున ప్రచారం చేసింది. ఢిల్లీ ఓటర్లలో ఎక్కువమంది విద్యాధికులు కావడంతో ఈ ప్రచారం బాగా పనిచేసింది. దీంతో కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఓటు వేశారు.

### దేశ నాయకుడిగా ఎదగాలని..

ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ స్థానంలో ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)ని దేశవ్యాప్తంగా విస్తరింపజేయాలని కేజ్రీవాల్ ఆశించారు. దీంతో 2014 ఎన్నికల్లో ఏకంగా వారణాసిలో బీజేపీ పీఎం అభ్యర్థి నరేంద్రమోదీపై పోటీచేసి దారుణమైన ఓటమి చవిచూశారు. అనంతరం కొన్నిరాష్ట్రాల్లో లభించిన ఓట్ల శాతంతో ఆప్‌ని దేశ రాజకీయాల్లో ప్రత్యామ్నాయంగా రూపొందించాలని అనుకున్నారు. పంజాబ్‌లో శిరోమణి అకాలీదళ్, బీజేపీ విడిపోవడం, కాంగ్రెస్ ప్రభావం తగ్గిపోవడంతో ప్రత్యామ్నాయంగా అక్కడి ఓటర్లు ఆప్‌ని ఎన్నుకున్నారు. కానీ శాంతి భద్రతల సమస్యతో పాటు మాదక ద్రవ్యాలను అరికట్టకపోవడం... తదితర అంశాలతో ఢిల్లీలో ఉన్న పంజాబ్‌కు చెందిన ఓటర్లు ఏక పక్షంగా బీజేపీకి ఓట్లు వేశారు.




# బైడెన్‌కు జర్క్!

## ఇంటిలిజెన్స్ బ్రీఫింగ్‌ను కట్‌చేసిన ట్రంప్

అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ దేశ రహస్య సమాచారం తెలుసుకోవాల్సిన అవసరం లేదంటూ ఆయా అనుమతులను రద్దు చేస్తూ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఒక ప్రకటన చేశారు. ట్రూత్ సోషల్ వేదికగా ఈ విషయాన్ని వెల్లడిస్తూ.. 'ప్రస్తుతం జో బైడెన్ రహస్య సమాచారం పొందాల్సిన అవసరం లేదు. అందుకే భద్రతా అనుమతులను రద్దు చేస్తూ.. రోజువారీ ఇంటెలిజెన్స్ బ్రీఫింగులను నిలిపివేస్తున్నాం. 2021లో నాకు ఇంటెలిజెన్స్ కమ్యూనిటీ నుంచి జాతీయ భద్రతా సమాచారం తెలుసుకోవడాన్ని నిలిపివేశారు. దానికి ప్రతిగానే నేను ఈ చర్యలు తీసుకుంటున్నా. అంతేకాక... ఆయన పేలమైన జ్ఞాపకశక్తితో బాధ పడుతున్నట్లు తెలుస్తోంది. అందువల్ల దేశానికి సంబంధించిన సున్నితమైన సమాచారం విషయంలో జాగ్రత్తలు వహించాలని నిర్ణయించుకున్నా. నేను ఎల్లప్పుడూ జాతీయ భద్రతను రక్షిస్తా' అని ట్రంప్ రాసుకొచ్చారు. అయితే, ట్రంప్ నిర్ణయంపై బైడెన్ ఎలాంటి ప్రకటనా చేయలేదు. అమెరికా సంప్రదాయం ప్రకారం.. అక్కడి మాజీ అధ్యక్షులకు జాతీయ భద్రతకు సంబంధించిన రహస్య సమాచారం తెలుసుకునే అధికారం ఉంటుంది. 2020 అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌పై జో బైడెన్ విజయం సాధించినపుడు.. ఆయన గెలుపునకు వ్యతిరేకంగా ట్రంప్ మద్దతుదారులు 2021 జనవరి 6న క్యాపిటల్ భవనంపై దాడి చేశారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌నకు అప్పటివరకూ వున్న ఇంటెలిజెన్స్ బ్రీఫింగ్ అనుమతులను బైడెన్ తొలగించారు. దీనికి ప్రతీకారంగానే ట్రంప్ తాజాగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

# ట్రంప్‌నకు షాక్!

## 'యుఎస్ఏఐడి'పై ఉత్తర్వులను నిలిపేసిన కోర్టు



ప్రపంచంలోని అతిపెద్ద సహాయ సంస్థ అయిన 'అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ'లోని ఉద్యోగులను సెలవుపై పంపిస్తూ అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా వీటికి బ్రేక్ పడింది. అమెరికాలోని ఫెడరల్ న్యాయమూర్తి కార్ల్ నికోల్స్ ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేశారు. ట్రంప్ నిర్ణయంతో విదేశాలలోని యూఎస్ఏఐడీ ఉద్యోగులు తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఉద్యోగులు వాదించారు. ఈ వాదనలతో కోర్టు ఏకీభవించింది. దీంతో ట్రంప్ ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తునట్లు జడ్జి పేర్కొన్నారు. అంతేకాక.. ఇప్పటికే సెలవులో ఉన్న యూఎస్ఏఐడీ సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు 'యూఎస్ఐడీని మూసివేయాలి' అంటూ ట్రంప్ ట్రూత్ సోషల్ వేదికగా రాసుకొచ్చారు. యూఎస్ఏఐడీలో 10 వేల మందికి పైగా ఉద్యోగులున్నారు. ఈ సంఖ్యను 300 దిగువకు తీసుకురావాలని సూచిస్తున్నారు. కేవలం 294మంది మాత్రమే ఏజెన్సీలో పనిచేసేలా ట్రంప్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అందులో భాగంగా 30 రోజుల్లోగా వారంతా ఇళ్లకు తిరిగి వెళ్లాలని ఆదేశించారు. దాదాపు 120 దేశాలకు మానవతా దృక్పథంతో సహాయం చేయడానికీ, ఆ దేశాల అభివృద్ధికీ, భద్రతకూ నిధులు సమకూర్చడానికీ యూఎస్ఏఐడీను నెలకొల్పారు. ఈ సంస్థ వందల కోట్ల డాలర్లను సహాయంగా అందిస్తోంది.

# ఇజ్రాయెల్‌కు భారీ వార్ గిఫ్ట్!

## 7.4 బిలియన్ డాలర్ల ఆయుధ సామగ్రి అమ్మకానికి యుఎస్ ఓకే



ఇజ్రాయెల్, గాజా యుద్ధం తాజా పరిస్థితిపై చర్చించడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే టెల్‌అవీవ్‌కు అమెరికా భారీ గిఫ్ట్‌ను ప్రకటించింది. అగ్రరాజ్యం తయారుచేసిన 7.4 బిలియన్ డాలర్ల విలువైన బాంబులు, క్షిపణులను ఇజ్రాయెల్‌కు విక్రయించేందుకు ఆమోదం తెలిపింది. అమెరికా డిఫెన్స్ సెక్యూరిటీ కో ఆపరేషన్ ఏజెన్సీ ఈ విషయాన్ని ఓ ప్రకటనలో పేర్కొంది. 600 మిలియన్ డాలర్ల హెల్‌ఫైర్ క్షిపణులతో పాటు 6.75 బిలియన్ డాలర్ల బాంబులు, మార్గదర్శక కిట్లు విక్రయించేందుకు నిర్ణయించినట్టు తెలిపింది. 'ఇజ్రాయెల్ ప్రస్తుత, భవిష్యత్తు బెదిరింపులను ఎదుర్కొనేందుకు, దాని మాతృభూమి రక్షణ బలోపేతానికి ఇది ఉపయోగపడుతుంది. సరిహద్దులు, కీలకమైన మౌలిక సదుపాయాల రక్షణకు ఐడీఎఫ్ సామర్థ్యాన్ని ఇది మెరుగుపరుస్తుంది' అని డీఎస్సీఏ పేర్కొంది. ప్రస్తుతం నెతన్యాహు అమెరికాలో పర్యటిస్తున్న క్రమంలోనే ఇంత మొత్తంలో ఆయుధాల విక్రయానికి ఆమోదం రావడం గమనార్హం. ఇజ్రాయెల్– హమాస్‌ల మధ్య కాల్పుల విరమణకు ముందు.. రఫాలో పౌరుల భద్రత, వారికి మానవీయ సాయంపై అమెరికా ఆందోళన వ్యక్తంచేసింది. ఈ నేపథ్యంలోనే ఇజ్రాయెల్‌కు అందాల్సిన కీలక ఆయుధాల షిప్‌మెంట్‌ను అప్పటి అధ్యక్షుడు జో బైడెన్ ఆపేశారు. అయితే తాజాగా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన వెంటనే ట్రంప్ ఆ దేశానికి ఆయుధాలను ఇచ్చేందుకు ఆమోదం తెలపడం గమనార్హం.

### లైంగిక వేధింపుల ఆరోపణలపై

# యుఎస్‌లో భారతీయుడి అరెస్ట్



లైంగిక వేధింపుల ఆరోపణలతో అమెరికాలో భారత్‌కు చెందిన వ్యక్తి అరెస్టయ్యాడు. అతడితోపాటు మరో ముగ్గురు విదేశీయులను అదుపులోకి తీసుకున్నట్టు సియాటెల్‌కు చెందిన యూఎస్ ఇమిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వెల్లడించింది. ఆ భారతీయుడి పేరు జస్పాల్‌సింగ్ అని తెలిపింది. మిగిలిన వారిది మెక్సికో, గ్వాటెమాలా, ఎల్‌సాల్వెడార్. వీరందరినీ వాషింగ్టన్‌లో అరెస్టు చేశారు. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధికారంలోకి వచ్చిన డొనాల్డ్ ట్రంప్.. అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్నారు. దానిలో భాగంగా వారిని తమ సైనిక విమానాల్లో స్వదేశాలకు వెనక్కి పంపిస్తున్నారు. ఈక్రమంలో కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపింది. ఈ సమయంలోనే తాజా పరిణామం చోటుచేసుకుంది. అయితే తాజాగా అరెస్టయిన వ్యక్తులు అగ్రదేశంలో అక్రమంగా నివసిస్తున్నారో, లేదో తెలియాల్సిఉంది.

# బంగ్లాలో ఆగని విధ్వంసం!



బంగ్లాదేశ్‌లో మాజీ ప్రధాని షేక్ హసీనా సారథ్యంలోని అవామీలీగ్ పార్టీ నేతల ఆస్తులపై ఆందోళనకారుల దాడులు, గృహ దహనాలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయి. దాదాపు 24 జిల్లాల్లో 'బంగబంధు' ముజిబుర్ రెహమాన్ కుడ్య చిత్రాలను తొలగించారు. భారత్‌లో ఆశ్రయం పొందిన షేక్ హసీనా బుధవారం రాత్రి పార్టీ నేతలను ఉద్దేశించి సామాజిక మాధ్యమాల ద్వారా చేసిన ప్రసంగంతో మొదలైన విధ్వంసం మూడో రోజుకూ చల్లారలేదు. శుక్రవారం తెల్లవారుజామున ఢాకాలోని బనానీ ప్రాంతంలో గల అవామీలీగ్ అధ్యక్ష మండలి సభ్యుడు షేక్ సలీం ఇంటిని తగలబెట్టారు. పలుచోట్ల ఇళ్లు దోచుకొని, తర్వాత నిప్పు పెడుతున్నారు.

**దాడులు ఆపండి: బంగ్లా సర్కారు**

విధ్వంసం ఆపాలని, చట్టాన్ని గౌరవించి దేశంలో శాంతిని పునరుద్ధరించాలని మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వం శుక్రవారం ఆందోళనకారులను కోరింది. "జరుగుతున్న దాడులను తీవ్రమైన ఆందోళనతో గమనిస్తున్నాం. ఇటువంటి చర్యలను గట్టిగా ప్రతిఘటిస్తాం. అవామీలీగ్ నేతల ఆస్తులపై దాడులు ఆపండి. రెచ్చగొట్టే చర్యలతో దేశాన్ని అస్థిరపరిచే ప్రయత్నాలపై చట్టపరంగా కఠినచర్యలు తీసుకుంటాం" అని యూనస్ సర్కారు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుత సవాళ్లను ప్రభుత్వం సమర్థంగా ఎదుర్కొనపోతే దేశ సుస్థిరత ప్రమాదంలో పడి, నిరంకుశ శక్తులు మళ్లీ పుంజుకొంటాయని హేక్ హసీనా రాజకీయ ప్రత్యర్థి అయిన మాజీ ప్రధాని ఖలేదా జియా సారథ్యంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ఓ ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేసింది.

**బంగ్లాదేశీలను వెనక్కు పంపండి**

అక్రమ వలసదారులను వెనక్కు పంపుతున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మాదిరిగా భారత్ కూడా అక్రమంగా ఇక్కడ ఉంటున్న బంగ్లాదేశీలను, రోహింగ్యాలను వెనక్కుపంపాలని శివసేన (యూబీటీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు జమ్మూలో శుక్రవారం పార్టీ ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతబట్టి, నినాదాలు చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు.

### మహిళల మానసిక ఆరోగ్యంపై

# వాహన కాలుష్య ప్రభావం!?



ఎలాంటి వాయు కాలుష్యమైనా ఆరోగ్యానికి హానికరమే! అయితే, వాహన రద్దీతో ముడిపడిన వాయు కాలుష్యం వల్ల మానసిక ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని శాస్త్రవేత్తలు ఇప్పటికే గుర్తించారు. దీనివల్ల కుంగుబాటు తలెత్తవచ్చని కూడా వెల్లడైంది. మహిళల మానసిక ఆరోగ్యంపై ఈ తరహా కాలుష్యం ఎక్కువ ప్రభావం చూపుతుందని తాజా పరిశోధన తేల్చింది.

జనాభా పెరుగుదల, పట్టణీకరణ వంటి అంశాల వల్ల జనాభాలో గణనీయ భాగం.. వాహన రద్దీ ఎక్కువగా ఉండే రోడ్ల సమీపంలో ఉంటోంది. తద్వారా ప్రమాదకరమైన కాలుష్యం బారినపడుతోంది. ఇందులో పార్టిక్యులేట్ మ్యాటర్ అనే రేణువులు, నైట్రోజన్ ఆక్సైడ్ల వంటివి ఉంటాయి. ఈ తరహా కాలుష్యం కారణంగా తలెత్తే మానసిక ప్రభావాలు.. పురుషులతో పోలిస్తే మహిళలపైనే ఎక్కువగా ఉంటాయని తాజాగా వెల్లడైంది. వాహన రద్దీకి ఎంత దగ్గరగా ఉంటే.. కుంగుబాటు లక్షణాలు అంత ఎక్కువగా ఉంటాయని కూడా తేలింది. సామాజిక ఆర్థిక, ఆరోగ్యపరమైన అంశాలతో సంబంధం లేకుండానే ఈ ప్రభావం కనిపిస్తుందని వెల్లడైంది. 700మంది మహిళలపై పరిశోధన జరిపిన శాస్త్రవేత్తలు ఈ మేరకు తేల్చారు.

# గిల్ క్రిస్ట్ రికార్డ్ బద్దలుకొట్టిన అలెక్స్ క్యారీ



ఆస్ట్రేలియా వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో ఆసియా గడ్డపై ఓ ఇన్నింగ్స్‌లో అత్యధిక పరుగులు చేసిన తొలి ఆసీస్ వికెట్ కీపర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో అతను ఆస్ట్రేలియా దిగ్గజ వికెట్ కీపర్ ఆడమ్ గిల్ క్రిస్ట్ రికార్డ్‌ను అధిగమించాడు. శ్రీలంకతో గాలే వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో అలెక్స్ క్యారీ 156 పరుగులు చేశాడు.

ఈ భారీ శతకంతో 2004లో శ్రీలంక గడ్డపై ఆడమ్ గిల్ క్రిస్ట్ నమోదు 144 పరుగుల రికార్డ్‌ను అలెక్స్ క్యారీ అధిగమించాడు. అంతేకాకుండా ఆసియా గడ్డపై 150 ప్లస్ పరుగులు చేసిన నాన్ ఆసియా బ్యాటర్ల జాబితాలో చేరాడు. ఈ జాబితాలో జింబాబ్వే ప్లేయర్ ఆండీ ఫ్లవర్(232 నాటౌట్, 183 నాటౌట్), ఏబీ డివిలియర్స్ (164)లు అలెక్స్ క్యారీ(156) కంటే ముందుండగా.. టాటెండా టైబు(153), క్లైడ్ వాల్‌కట్(152), వారెన్ లీస్(152) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.

ఈ మ్యాచ్‌లో అలెక్స్ క్యారీతో పాటు కెప్టెన్ స్టీవ్ స్మిత్(254 బంతుల్లో 10 ఫోర్లు, సిక్స్‌తో 131) సెంచరీతో చెలరేగడంతో ఈ మ్యాచ్‌పై ఆసీస్ పట్టు బిగించింది. తొలి ఇన్నింగ్స్‌లో 414 పరుగుల భారీ స్కోర్ చేసింది. దాంతో ఆ జట్టుకు 157 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూరియా(5/151) ఐదు వికెట్లు తీయగా.. నిషన్ పీరిస్ మూడు, రమశ్ మెండీస్ రెండు వికెట్లు తీసారు.

అనంతరం శ్రీలంక రెండో ఇన్నింగ్స్‌లో 128 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. మాథ్యూ కుహ్నేమన్ మూడు వికెట్లు తీయగా.. నాథన్ లయన్ రెండు వికెట్లు పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 257 పరుగులకు కుప్పకూలిన విషయం తెలిసిందే. కుశాల్ మెండీస్(85 నాటౌట్) మినహా అంతా విఫలమయ్యారు. ఆసీస్ బౌలర్లలో మిచెల్ స్టార్క్, మాథ్యూ కుహ్నేమన్, నాథన్ లయన్ మూడేసి వికెట్లు తీయగా.. ట్రావిస్ హెడ్ ఓ వికెట్ పడగొట్టాడు.

# కెప్టెన్ విఫలమైతే ఆ ప్రభావం జట్టుపై పడుతుంది

## - దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్



చాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం బరిలోకి దిగే భారత జట్టుకు దిగ్గజ క్రికెటర్ కపిల్ దేవ్ బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. అదే సమయంలో కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌పై ఆందోళన వ్యక్తం చేశాడు. రోహిత్ వైఫల్యమే టీమిండియాకు సమస్యగా మారిందని దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ అన్నాడు. కెప్టెన్ విఫలమైతే ఆ ప్రభావం జట్టుపై పడుతుందని అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం జట్టు అన్‌సెటిల్‌గా ఉందని, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 సమయానికి కుదురుకోవాలన్నాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. గత 6 నెలలుగా రెండు ఫార్మాట్లలో కలిపి రోహిత్ శర్మ 16 ఇన్నింగ్స్‌ల్లో 166 పరుగులు చేశాడు.

గత 10 ఇన్నింగ్స్‌ల్లో హిట్ మ్యాన్ ఒక్క హాఫ్ సెంచరీ కూడా నమోదు చేయలేదు. అతను చివరిసారిగా గతేడాది అక్టోబర్‌లో అర్ధ శతకం సాధించాడు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా ఇంగ్లండ్‌తో జరిగిన తొలి వన్డేలోనూ తీవ్రంగా నిరాశపరిచాడు. 2 పరుగులే చేసి అనవసర షాట్‌తో పెవిలియన్ చేరాడు.

**రోహిత్ ఫామ్‌లోకి రావాలి..**

తాజాగా ఛాంపియన్స్ ట్రోఫీ 2025 గురించి మాట్లాడిన కపిల్ దేవ్.. రోహిత్ శర్మ ఫామ్‌పై ఆందోళన వ్యక్తం చేశాడు. అప్‌కమిగింగ్ ఐసీసీ టోర్నీలో బరిలోకి దిగే భారత జట్టుకు కపిల్ దేవ్ బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. మెరుగైన ప్రదర్శన చేసి జట్టును విజేతగా నిలబెట్టాలని ఆకాక్షించారు. 'రోహిత్ శర్మ స్టార్ ఆటగాడు. అతను త్వరగా ఫామ్ అందుకోవాలి. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు కూడా గుడ్ లక్. జట్టు సెట్ అవ్వడానికి కాస్త సమయం పడుతోంది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 నాటికి అంతా సెట్ అయిపోవాలి.

దేశమంతా జట్టు మెరుగైన ప్రదర్శన కోసం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఇటీవల కాలంలో భారత జట్టు బాగా ఆడుతోంది. కానీ కొన్నిసార్లు జట్టు కుదురుకున్నట్లు అనిపించలేదు. ఎప్పుడైతే కెప్టెన్ విఫలమవుతాడో ఆ ప్రభావం జట్టుపై పడుతోంది. జట్టు సరిగ్గా ఆడకపోతే అభిమానులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తారు. అయితే, టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత అభిమానులు భారత జట్టుకు బ్రహ్మరథం పట్టారు. అలాంటి సీన్‌ను నా జీవితంలో చూడలేదు. ఆడకపోతే మాత్రం తీవ్రంగా విమర్శిస్తారు. అందుకే ఆటగాళ్లను ఎక్కువగా



ప్రశంసించవద్దు. ఎందుకంటే ఆ తర్వాత వచ్చే అంచనాలను ఆటగాళ్లు తట్టుకోలేరు.

**బుమ్రా ఆడుతాడు..**

వెన్నుగాయంతో బాధపడుతున్న జస్‌ప్రీత్ ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతాడు. గత రెండేళ్లుగా మరే ఇతర పేసర్ కూడా క్రికెట్‌పై ఇంతలా ప్రభావం చూపలేదు. గతంలో అనిల్ కుంబ్లే కూడా ఇలా గాయాల బారిన పడితే ఆ ప్రభావం జట్టుపై ఉండేది. ఇప్పుడు బుమ్రా కూడా అంతటి ప్రభావం చూపుతున్నాడు. అతను ఫిట్‌నెస్ సాధిస్తాడని ఆశిస్తున్నా.'అని కపిల్ దేవ్ చెప్పుకొచ్చాడు. బుమ్రా ఫిట్‌నెస్‌పై శనివారం ఎన్‌సీఏ రిపోర్ట్ ఇవ్వనుంది. ఆదివారం ఇంగ్లండ్‌తో రెండో వన్డే జరగనుండగా.. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది.

## ఛాంపియన్స్ ట్రోఫీ 2025..

# కోహ్లీ మూడు సెంచరీలు చేస్తాడు: సురేష్ రైనా





పేలవ ఫామ్‌తో సతమతమవుతున్న టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో మూడు శతకాలు సాధిస్తాడని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా జోస్యం చెప్పాడు. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా.. ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడుతోంది. నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి వన్డేలో విజయం సాధించి ఈ సిరీస్‌లో శుభారంభం చేసింది.

అయితే ఈ మ్యాచ్‌కు విరాట్ కోహ్లీ దూరమైన విషయం తెలిసిందే. మోకాలి గాయంతో అతను ఈ మ్యాచ్ ఆడలేదు. అతని స్థానంలో బరిలోకి దిగిన శ్రేయస్ అయ్యర్ హాఫ్ సెంచరీతో భారత విజయంలో కీలక పాత్ర పోషించాడు. ఈ రోజు జరిగే రెండో వన్డేలో కోహ్లీ బరిలోకి దిగే అవకాశం ఉంది. కోహ్లీ రాకతో జైస్వాల్ బెంచ్‌కే పరిమితం కానున్నాడు. ఇక కోహ్లీ గత కొద్ది రోజులుగా పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు.

అతనితో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ కూడా పరుగులు చేయలేకపోతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ముందు ఈ ఇద్దరి వైఫల్యం ఆందోళనకు గురి చేస్తోంది. సురేశ్ రైనా మాత్రం కోహ్లీ మూడు శతకాలతో చెలరేగుతాడని ధీమా వ్యక్తం చేశాడు. మరో నాలుగేళ్ల పాటు అతను అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతాడని చెప్పాడు.

'ఆటగాడిగా విరాట్ కోహ్లీ సాధించాల్సింది ఇంకా చాలా ఉంది. అతను మరో నాలుగేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ ఆడగలడు. వన్డే క్రికెట్‌లో అతను నిలకడగా ఆడుతాడు. అతని ఈ ఫార్మాట్ ఆడటం చాలా ఇష్టం.

ఐసీసీ టోర్నీల్లోని నాకౌట్ మ్యాచ్‌ల్లో విరాట్ కోహ్లీకి మెరుగైన రికార్డ్ ఉంది. టీ20 ప్రపంచకప్ 2024 ఫైనల్లోనూ అతను ఆడిన ఇన్నింగ్స్‌ను ఎవరూ మర్చిపోలేరు. ఛాంపియన్స్ ట్రోఫీలో విరాట్ కోహ్లీ మూడు శతకాలు సాధిస్తాడని నేను భావిస్తున్నా.'అని సురేశ్ రైనా చెప్పుకొచ్చాడు.

ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుండగా.. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. 23న పాకిస్థాన్‌తో, మార్చి 2న న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. భారత్ మ్యాచ్‌లు దుబాయ్ వేదికగా జరగనున్నాయి. సెమీస్, ఫైనల్ చేరితే ఆ మ్యాచ్‌లు కూడా దుబాయ్‌లోనే నిర్వహించనున్నారు.



# రంజీల్లోనూ కొనసాగిన సూర్య పేలవ ఫామ్

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. ఇటీవలే ఇంగ్లండ్‌తో ముగిసిన ఐదు టీ20ల సిరీస్‌లో దారుణంగా విఫలమైన సూరీడు.. ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2024-25లోనూ అదే వైఫల్యాన్ని కొనసాగించాడు. కోల్‌కతా వేదికగా శనివారం హర్యానాతో ప్రారంభమైన క్వార్టర్ ఫైనల్లో సూర్యకుమార్ యాదవ్ 5 బంతుల్లో 2 ఫోర్ల సాయంతో 9 పరుగులు చేసి క్లీన్ బౌల్డ్ అయ్యాడు.

***ఎగిరిన మిడిల్ స్టంప్..***

హర్యానా పేసర్ సుమిత్ కుమార్ స్టన్నింగ్ డెలివరీతో సూర్యకుమార్ యాదవ్‌ను ఔట్ చేశాడు. అతను వేసిన 8వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. సుమిత్ కుమార్ వేసిన ఇన్‌స్వింగర్‌ను అంచనా వేయడంలో విఫలమైన సూర్య.. మిడ్ వికెట్ దిశగా ఆడబోయి మూల్యం చెల్లించుకున్నాడు.

అద్భుతంగా టర్న్ అయిన బంతి సూర్య బ్యాట్, ప్యాడ్ గ్యాప్ నుంచి దూసుకెళ్లి మిడిల్ స్టంప్‌ను లేపిసింది. ఈ బంతి వేగానికి మిడిల్ స్టంప్ గాల్లో చక్కర్లు కొట్టింది. ఈ స్టన్నింగ్ డెలివరీకి సూర్యకుమార్ యాదవ్ బిత్తరపోయాడు. ప్రస్తుతం ఈ వికెట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.

***కష్టాల్లో ముంబై..***

సూర్యకుమార్ యాదవ్‌తో పాటు ముంబై టాపార్డర్ కుప్పకూలింది. ఓపెనర్లు ఆయుష్ మాత్రే(0), ఆకాశ్ ఆనంద్(10)లతో పాటు మిడిలార్డర్ బ్యాటర్లు సిద్దేశ్ లాండ్(4) దారుణంగా విపలమవ్వడంతో 25 పరుగులకే ముంబై నాలుగు వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో శివమ్ దూబే(28), కెప్టెన్ అజింక్యా రహానే(31) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ శివమ్ దూబేను అజిత్ చాహల్ ఔట్ చేయడంతో ఐదో వికెట్‌ను నమోదైన 45పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.

ఆ కాసేపటికే రహానేను అన్షుల్ కంబోజ్ ఔట్ చేయడంతో ముంబై 94 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులో శార్దూల్ ఠాకూర్(6 బ్యాటింగ్), షామ్స్ ములాని(12 బ్యాటింగ్) ఉన్నారు. హర్యానా బౌలర్లలో అన్షుల్ కంబోజ్ మూడు వికెట్లు తీయగా.. సుమిత్ కుమార్ రెండు, అజిత్ చాహల్ ఒక వికెట్ పడగొట్టారు.

***కష్టాల్లో సూరీడు..***

పేలవ బ్యాటింగ్‌తో సతమతమవుతున్న సూర్యకుమార్ యాదవ్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంగ్లండ్‌తో ఐదో టీ20ల సిరీస్‌లో సూర్య 0, 12, 14, 0, 2 ఐదు ఇన్నింగ్స్‌ల్లో 28 పరుగులే చేశాడు. ఈ ఐదు ఇన్నింగ్స్‌ల్లో ఒకే తరహా బంతులు, షాట్స్‌తో ఔటవ్వడం తీవ్ర చర్చనీయాంశమైంది. వినూత్న షాట్స్ ఆడే సూర్యను ఇంగ్లండ్ బౌలర్లు నెమ్మదైన బంతులతో బోల్తా కొట్టించారు. తాజాగా రంజీ ట్రోఫీలోనూ విఫలమవ్వడంతో సూర్యను నెటిజన్లు హెచ్చరిస్తున్నారు.

# ఏ పాత్రనైనా చేస్తా

## మన్మథుడు ఫేమ్ అన్షు



'మన్మథుడు'లో ఇన్నోసెంట్ గాళ్‌గా తెలుగు ప్రేక్షకుల మది గెలిచిన నటి అన్షు. ఆ సినిమా విజయం తర్వాత కేవలం రెండు చిత్రాల్లో మాత్రమే తిరిగి అన్షు కనిపించారు. సుమారు రెండు దశాబ్దాల పాటు ఇండస్ట్రీకి దూరంగావున్న అన్షు.. తిరిగి సినిమాల్లోకి అడుగుపెట్టారు. సందీప్ కిషన్ హీరోగా నటిస్తోన్న 'మజాకా'లో కీలక పాత్ర పోషించారు. ఫిబ్రవరి 26న ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో అన్షు తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. సినిమా విశేషాలు, ఇన్నేళ్లు ఇండస్ట్రీకి దూరంగా ఉండటానికి గల కారణాలను పంచుకున్నారు.

### అలా దూరమయ్యా..

"మన్మథుడు', 'రాఘవేంద్ర', 'మిస్సమ్మ' వంటి తెలుగు చిత్రాల్లో నటించా. అప్పుడు నాకు 16 ఏళ్లు కావొచ్చు. అవకాశం వచ్చిందని చేయడం తప్ప, అప్పటికి యాక్టింగ్‌ను కెరీర్‌గా అనుకోలేదు. చదువుల పైనే దృష్టి పెట్టాలనుకున్నా. అప్పటికి కెరీర్‌లోకి అడుగుపెట్టే ఏజ్‌లో ఉండివుంటే.. నటనే కెరీర్‌గా మలచుకుని ఉండేదాన్నేమో. చదువుల కోసం లండన్ వెళ్లి.. అక్కడే సైకాలజీ కోర్స్ చేశా. సైకాలజిస్ట్‌గా అర్హత సాధించిన తరువాత, థెరపిస్టుగానూ వర్క్ చేశా. జీవితంలో నేను అనుకున్నది సాధించిన సంతోషంతో అయితే ఉన్నా. పాతికేళ్ల వయసులో పెళ్లి చేసుకుని.. ఇద్దరు పిల్లలకు తల్లినయ్యా. తల్లిదండ్రుల ను కోల్పోయా. ఈ జీవిత ప్రయాణంలో ఎన్నో విషయాలు నేర్చుకున్నా"

### అదే మన్మథుడు మళ్లీ ఇటువైపు లాగింది..

"మన్మథుడు' రీ రిలీజ్ నాకు చాలా ప్రత్యేకం. 2023 ఆగస్టులో అది రీ రిలీజ్ అయింది. సోషల్ మీడియా వేదికగా అన్నపూర్ణ స్టూడియోస్ నన్ను సంప్రదించింది. ఒక వీడియో బైట్ చేయమని అడిగింది. ఒక వీడియో రిలీజ్ చేశా.సినిమా విడుదల య్యాక ప్రేక్షకుల రియాక్షన్ చూసి హైదరాబాద్‌కు రావాలని అనిపించింది.నా భర్తకు చెప్తే ఓకే అన్నారు. గతేడాది ఫిబ్రవరిలో హైదరాబాద్ వచ్చాను. కొన్ని పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నా. దాంతో నన్ను కొంతమంది సినీ ప్రముఖులు సంప్రదించారు. సినిమాల్లో అవకాశాలు ఇచ్చారు"

### 'మజాకా' నాకు ప్రత్యేకం..!

"మజాకా'కథ బాగా నచ్చింది. 2 గంటల నెరేషన్ ఇచ్చారు. 'మన్మథుడు' కోసం 13 రోజులు వర్క్ చేశా. కానీ ఈ సినిమా కోసం 60 రోజులు పనిచేశా. నాది మంచి పాత్ర, గొప్ప పాత్ర. పెర్ఫార్మెన్స్ ఆస్కారం ఉన్న పాత్ర ఇది. దాదాపు 20 ఏళ్లలో ఏ సినిమాలోనూ యాక్ట్ చేయ లేదు. యాక్టింగ్ పరంగా ఒకవేళ ఏదైనా తప్పులుం టే అర్థం చేసుకోండి. రానున్న చిత్రాల్లో తప్పులు రిపీట్ కాకుం డా చూసుకుంటా"

### కొంచెం టెన్షన్ ఫీలయ్యా..


"ఇన్నేళ్ల తర్వాత సెట్స్‌లోకి అడుగుపెట్టడం కొత్తగా అనిపించింది. చిత్రీకరణ తొలిరోజు ఎంతో కంగారు గా అనిపించింది. టీమ్ అందరూ నాకెంతో సాయం చేశారు. భాషాపరమైన సమస్యలున్నాయి. ప్రస్తుతం తెలుగులో శిక్షణ తీసుకుంటున్నా"

### నాన్న దీవెనలతోనే..!

"నేను సినిమాల్లో కొనసాగాలని నాన్న ఆశించారు. ఆ దీవెనలతోనే మళ్లీ సినిమాల్లోకి వచ్చాననుకుంటు న్నా. ఎందుకంటే నేను సినిమాల్లో కొనసాగడం ఆయనకు ఇష్టం. సినిమాలు వదిలేయాలని నిర్ణయించు కున్నప్పుడు సినిమాల్లో కొనసాగమని ఎన్నోసార్లు చెప్పారు.అయితే చదువు, కెరీర్‌పై దృష్టి పెట్టాల నుకున్నా. ఇన్నేళ్ల తర్వాత తిరిగి కెమెరా ముందుకు వచ్చినందుకు ఆయన ఎంతో సంతోషిస్తుంటారు"

### ఏజెన్సీలు రిజెక్ట్ చేశాయి..!

"లండన్ వెళ్లిన సమయంలో అక్కడ ఏదైనా ఏజెన్సీతో కలిసి వర్క్ చేయాలనుకున్నా. 28 ఏజెన్సీలు నా ప్రొఫైల్ రిజెక్ట్ చేశాయి. నువ్వు ఏం సినిమాలు చేశావు? ఆ సినిమా పేర్లు మేము ఎప్పుడూ వినలేదు? నువ్వు ఎవరు? అన్నట్టు మాట్లాడారు. నిజం చెప్పాలంటే అప్పుడు సౌత్ సినిమాలకు అంత విలువ లేదు. ఒకవేళ నేనే కనుక అప్పుడు ఒక బాలీవుడ్ సినిమా చేసి ఉంటే వాళ్ళు నన్ను గుర్తు పట్టే వాళ్లు.అవకాశాలు ఇచ్చేవారు. కానీఇప్పుడు పరిస్థితులు మారాయి. దక్షిణాది చిత్రాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపులభిస్తోంది"అని అన్షు తెలిపారు. 'మజాకా' రిలీజ్ కోసం ఎదురుచూస్తున్నానన్నారు. కొత్తగా వేరే ఏ ప్రాజెక్ట్ ఓకే చేయలేదన్నారు. ఏ రోల్‌లో అవకాశం వచ్చినా చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు.



# యోధుడిలా కనిపించాలనే..

నిఖిల్ హీరోగా భరత్ కృష్ణమాచారి రూపొందిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'స్వయంభూ'. ఈ సినిమా కోసం నిఖిల్ ఎంతో కష్టపడినట్టు చెప్పారు. తాజాగా ఓ ఆంగ్ల పత్రికకు ఇంటర్వ్యూ ఇచ్చిన ఆయన ఈ చిత్రం కోసం 45 రోజులపాటు మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీ తదితర విద్యల్లో కఠినమైన శిక్షణ తీసుకున్నట్టు తెలిపారు.

"స్వయంభూ' కోసం నా లుక్కు మార్చుకోవడానికి ఎనిమిది నెలలు కఠినమైన ఆహార నియమాలు పాటించా. మద్యం పూర్తిగా మానేశాను. రైస్, షుగర్ లేకుండా కేవలం ఫ్రూట్స్, ప్రొటీన్‌ఫుడ్ మాత్రమే తీసుకున్నాను. నేచురల్‌గా వీరుడిలా కనిపించడానికి చాలా రోజుల సమయం పట్టినప్పటికీ నేను దాన్ని స్వీకరించాను. మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీ నేర్చుకున్నాను. వియత్నాంలో 'ఆర్‌ఆర్‌ఆర్' కోసం వర్క్ చేసిన స్టంట్ కొరియోగ్రాఫర్ కింగ్ సోలోమాన్ వద్ద 45 రోజులు శిక్షణ తీసుకున్నా. ఆయన 'ఆర్‌ఆర్‌ఆర్', 'కల్కి', 'బాహుబలి'వంటి గొప్ప చిత్రాలకు వర్క్ చేశారు. ఆయన నుంచి రోజూ ఏదోక కొత్త విషయాన్ని నేర్చుకున్నాను" అని చెప్పారు. ఈ చిత్రంలో నిఖిల్‌ను పోరాట యోధుడిలా చూపించారు మేకర్స్. సోషియో ఫాంటసీ చిత్రంగా తెరకెక్కుతున్న సినిమాలో ఆయన సరసన సంయుక్త మేనన్ నటించనున్నారు. ఇది నిఖిల్ కెరీర్లోనే అత్యంత భారీ బడ్జెట్ మూవీగా రానుంది. ఇక ఈ సినిమాతో పాటు సుధీర్‌వర్మతో నిఖిల్ ఓ సినిమా చేస్తున్నారు. రామ్‌చరణ్ సమర్పణలో 'ది ఇండియా హౌస్' పేరిట ఇది తెరకెక్కనుంది. అలాగే 'కార్తికేయ 3' కూడా లైన్‌లో ఉంది.

# ఇంట్రెస్టింగ్ రెట్రో..

సూర్య హీరోగా కార్తిక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న రొమాంటిక్ యాక్షన్ ఫిల్మ్ 'రెట్రో'. పూజా హెగ్డే కథానాయిక. తాజాగా ఈ చిత్ర టీజర్ విడుదలైంది. 2డీ ఎంటర్‌టైన్‌మెంట్, స్టోన్ బెంచ్ ఫిల్మ్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. ప్రేమ, వినోదం, యాక్షన్ అంశాలతో నిండిన ఆసక్తికర కథతో చిత్రాన్ని ముస్తాబు చేశామన్న ప్రచారం చిత్రం చూస్తే అర్థమవుతోంది. ఇందులో సూర్య మునుపెన్నడూ చేయని శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు.

# విశ్వక్ లైలాకు 'ఏ'

'లైలా' చిత్రానికి సెన్సార్ బోర్డు 'ఎ' సర్టిఫికేట్ ఇచ్చిందని నటుడు విశ్వక్సేన్ తెలిపారు. తమ చిత్రానికి ఆ సర్టిఫికేట్ ఎందుకు వచ్చిందో సినిమా విడుదలయ్యాక ప్రేక్షకులకు తెలుస్తుందన్నారు. పూర్తిస్థాయిలో యూత్‌ను అలరించేలా సినిమాను తెరకెక్కించామని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు. "కథల ఎంపిక విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటా. ప్రతి సినిమాతో ఎక్కువమంది ప్రేక్షకులను అలరించాలనేది నా అభిప్రాయం. ఆమేరకు విభిన్నమైన కథలనే ఎంచుకుంటున్నా. ప్రేక్షకులు కూడా నా సినిమాలు రొటీన్‌గా ఉంటే చూడటానికి ఆసక్తి చూపించడం లేదు. దర్శకుడు రామ్ నారాయణ్ 'లైలా' కథ చెప్పినప్పుడు నేను నవ్వుతూనే ఉన్నా. తప్పకుండా సినిమా చేయాలి. ఆడియన్స్‌కు నచ్చుతుందని భావించా. కాకపోతే లేడీ గెటప్ అనేసరికి కాస్త ఆలోచించా. లేడీ గెటప్ వేయడం అంత సులభం కాదని సెట్‌కు వెళ్లాక అర్థమైంది. నా లుక్కుకు సంబంధించి ఒక టీమ్ వర్క్ చేసింది. మూడు రకాల గెటప్స్ ప్రయత్నించి.. చివరకు సినిమాలో చూస్తున్న లుక్‌ను ఫైనల్ చేశాం. వ్యాక్సింగ్ చేయించుకున్నా. గోళ్లు పెంచుకున్నా. ఆ పోర్షన్ షూట్ పూర్తయ్యేవరకూ కత్తిరించలేదు. రెండు రోజులు ఇబ్బందిగా అనిపించింది. తర్వాత అలవాటు చేసుకున్నా" అని విశ్వక్ తెలిపారు. ఫిబ్రవరి 14న 'లైలా' ఆడియన్స్ ముందుకొస్తోంది.

